



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 82 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 2 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 82 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD MON 2 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## రూ.53.5 లక్షల కోట్లతో
# కేంద్ర బడ్జెట్

- 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.53.5 లక్షల కోట్ల బడ్జెట్
- మూలధన వ్యయాన్ని రూ.12.2 లక్షల కోట్లకు పెంచిన కేంద్ర ప్రభుత్వం
- బయోఫార్మా, ఎంఎస్ఎంఈ రంగాలకు చెరో రూ.10,000 కోట్ల నిధులు
- వ్యక్తిగత అవసరాల దిగుమతులపై కస్టమ్స్ సుంకం 10 శాతానికి తగ్గింపు
- ఏప్రిల్ 2026 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం



**రెవెన్యూ వసూళ్లలో 35,33,150 కోట్లు**
**మూలధన వసూళ్లలో 18,14,165 కోట్లు**

### కేంద్ర బడ్జెట్ ఎఫెక్ట్: ధరలు పెరిగేవి, తగ్గేవి

- కొన్ని రకాల ఔషధాలు, ఈవీ బ్యాటరీలు, మొబైల్స్, ట్యాబ్లెట్స్ ధరల్లో తగ్గుదల
- విదేశీ విద్య, వైద్యపరికరాలపై తగ్గనున్న భారం
- పెరగనున్న సిగరెట్, లగ్జరీ వాచ్ లు, విదేశీ మద్యం ధరలు

- మిగతా2లో

### హైదరాబాద్ 3 హైస్పీడ్ రైళ్లు!

- ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ కోసం పథకం, హైదరాబాద్ సహా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు
- సహజ వనరులన్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి
- మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయింపు
- హైదరాబాద్ సహా వివిధ నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లు



## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి
# తీవ్ర అన్యాయం జరిగింది



- రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు శూన్యమని విమర్శ
- ఫార్మా, ఎలక్ట్రానిక్స్, టూరిజం వంటి కీలక రంగాల్లోనూ మొండిచెయ్యి
- రాష్ట్ర విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదని భట్టి విక్రమార్క ఆవేదన
- నిధుల కోసం ఎంపీలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపు

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి తీవ్ర అన్యాయం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆదివారం నాడు పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన రూ. 53.47 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో రాష్ట్రానికి ఆశించిన కేటాయింపులు ఏవీ దక్కలేదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు పలుమార్లు ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రిని కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని భట్టి మీడియాకు తెలిపారు. మూసీ నది ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ నగర అభివృద్ధి, మెట్రో రైల్ విస్తరణ

- మిగతా2లో

## రాష్ట్ర ప్రభుత్వం ఆడించినట్టుగా
# సిట్ ఆడుతోంది



**హైదరాబాద్ పెన్ పవర్:** వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడమే కాంగ్రెస్ పాలన అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సిట్ విచారణ ముగిసిన తర్వాత నందినగర్‌లోని నివాసంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "రెండేళ్ల కాంగ్రెస్ పాలన గురించి మూడు ముక్కల్లో చెప్పాలంటే..

- మిగతా2లో

## ముగిసిన కేసీఆర్
# సిట్ విచారణ



- కేసీఆర్ ను 4 గంటల 50 నిమిషాల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు
- కేసీఆర్ వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డ్ చేసిన అధికారులు
- నిందితుల వాంగ్మూలాల ఆధారంగా సాగిన దర్యాప్తు
- నందినగర్ నివాసం నుంచి ఎర్రవల్లి బయల్దేరిన కేసీఆర్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ
- నందినగర్ నివాసంలోనే కేసీఆర్ ను విచారించిన అధికారులు

- మిగతా2లో



## కేసీఆర్ ఏం దేశం కోసం
# పోరాటం చేయలే

### బీఆర్ఎస్ నిరసనలపై మంత్రి అడ్లూరి ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునివ్వడంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఫైర్ అయ్యారు. ఆదివారం (ఫిబ్రవరి 1) జగిత్యాలలో

- మిగతా2లో

## అమెరికాతో యుద్ధం
# కోరుకోవడం లేదు



పెన్ పవర్ డెస్క్:ఇరాన్- అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతు న్నాయి. ఈ క్రమంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలోని

- మిగతా2లో

## కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..
# వాస్తవాలను విస్మరించారన్న రాహుల్




- నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ
- స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్
- ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
- మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ

- మిగతా2లో

## కేసీఆర్ రాజు కాదు.. సాధారణంగా
# ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం ( ఫిబ్రవరి 1 ) సిట్ విచారణకు హాజరవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేసీఆర్ విచారణపై మీడియాతో మాట్లాడుతూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు పీసీసీ

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# చేతులు కాలాక.. అంబటి పశ్చాత్తాపం.. ఇప్పుడేం లాభం?

రాజకీయాల్లో మాట ఒక పదునైన ఆయుధం. దాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వాడితే గౌరవం.. వ్యక్తిగత దూషణలకు ఉపయోగిస్తే అగౌరవం దక్కుతాయి. తాజాగా వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహారశైలిని గమనిస్తే.. "చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం" అనే సామెత అక్షరాలా వర్తిస్తుందనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యల విషయంలో ఆయన వ్యక్తం చేస్తున్న 'పశ్చాత్తాపం' వెనుక నైతిక బాధ్యత ఉందా లేక కేవలం రాజకీయ రక్షణ ఉందా అన్నది చర్చనీయాంశంగా మారింది.

**మాటల పదును.. మర్యాద హద్దులు**

ప్రజాస్వామ్యంలో విమర్శ అనేది అభివృద్ధికి సోపానం కావాలి. కానీ దురదృష్టవశాత్తూ నేటి రాజకీయాల్లో విమర్శలు వ్యక్తిగత దూషణలుగా.. అసభ్యకర వ్యాఖ్యలుగా రూపాంతరం చెందుతున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిపై మాట్లాడేటప్పుడు కనీస మర్యాద పాటించకపోవడం ప్రజాప్రతినిధుల సంస్కారానికే ప్రశ్నార్థకంగా మారుతుంది. తప్పు జరిగిపోయిన తర్వాత "అలా అనకుండా ఉండాల్సింది" అని చెప్పడం బాధ్యత నుంచి తప్పించుకోవడమే తప్ప, తప్పును సరిదిద్దుకోవడం కాదు.

**పశ్చాత్తాపమా? ఆత్మరక్షణనా?**

టీడీపీ కార్యకర్తలపై చేసిన వ్యాఖ్యలు తప్పేనని అంగీకరిస్తూనే మరోవైపు "అరెస్టులకు భయపడను", "చట్టం నాకు తెలుసు" అంటూ న్యాయపరమైన ధైర్యాన్ని ప్రదర్శించడం చూస్తుంటే.. అక్కడ అంబటి రాంబాబు పశ్చాత్తాపం కంటే ఆత్మరక్షణే ఎక్కువగా కనిపిస్తోంది. నిజమైన పశ్చాత్తాపం వ్యక్తిగత అహంకారాన్ని తగ్గించాలి.. కానీ అంబటి మాటల్లో ఆ సంకేతాలు మృగ్యమయ్యాయి. పోలీసుల చర్యలను తప్పుబట్టడం, అధికార పార్టీ నేతల పేర్లను ప్రస్తావించడం ద్వారా ఉద్రిక్తతలను తగ్గించడానికి బదులు, రాజకీయ సెగను మరింత రాజేసే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

**ప్రజాస్వామ్యానికి నష్టం**

రాజకీయ నాయకులు చేసే వ్యాఖ్యలు కేవలం వారి వ్యక్తిగతమైనవి కావు. అవి సమాజంపై, ముఖ్యంగా కేడర్లపై తీవ్ర ప్రభావం చూపుతాయి. నేతలు హద్దులు దాటితే కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ఘర్షణలకు దిగుతారు. ఇది అంతిమంగా ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు తమ మాటలకు కట్టుబడి ఉండాలి. తప్పు జరిగినప్పుడు సాకులు వెతకడం కంటే నిష్కపటమైన క్షమాపణ కోరడం వల్లనే నాయకత్వానికి గౌరవం పెరుగుతుంది. పశ్చాత్తాపం అనేది కేవలం పెదాల మీద నుంచి వచ్చే మాట కాదు... అది ప్రవర్తనలో కనిపించే మార్పు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకున్నప్పుడే ఆ మాటలకు విలువ ఉంటుంది. లేదంటే చేతులు కాలాక చేసే పశ్చాత్తాపం కేవలం కాలక్షేపానికో, చట్టం నుంచి తప్పించుకోవడానికో చేసే 'రాజకీయ విన్యాసం'గానే మిగిలిపోతుంది. రాజకీయాల్లో హుందాతనం పెరగాలంటే నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

**అరెస్ట్ లపై అంబటి భార్య హైకోర్టుకు..**

అంబటి వ్యాఖ్యలపై పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడంతో అంబటి రాంబాబు సతీమణి విజయలక్ష్మి ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తమకు సరైన రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని, అక్రమ నిర్బంధాలు జరిగాయని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. 24 గంటల భద్రత కల్పించాలని కోర్టును కోరారు. అంబటి రాంబాబు పోలీసులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అరెస్టులకు భయపడేది లేదని, సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై తన విమర్శలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా హైటెన్షన్ వాతావరణం నెలకొనగా, గుంటూరులో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కేసీఆర్ ఏం దేశం కోసం పోరాటం చేయలే

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపాల్ ఎన్నికల్లో లబ్ది కోసమే కేసీఆర్ విచారణపై బీఆర్ఎస్ పార్టీ రాద్దాంతం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసీఆర్ ఏమీ దేశం కోసం పోరాటం చేసిన వ్యక్తి కాదని.. అనైతికంగా ఫోన్ ట్యాపింగ్ చేసిన కేసులో విచారణకు పిలిస్తే నిరసనలు తెలపడం ఏంటని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఫోన్ ట్యాపింగ్ చేసి వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూళ్లు చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా సిట్ ఎవరిని విచారణకు పిలవదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సాక్ష్యత్తూ కేసీఆర్ కూతురు కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నాయకులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ఎవరూ తప్పు చేసిన చట్టం నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు ఆదివారం (ఫిబ్రవరి 1) కేసీఆర్‌ను విచారిస్తోన్న విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లా కేంద్రాల్లో ఆదివారం (ఫిబ్రవరి 1) నిరసనలు చేపట్టారు.

# రూ.53.5 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యువశక్తిని చోదకశక్తిగా చేసుకుని, పేదలు, అణగారిన వర్గాల ప్రగతి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆమె తెలిపారు. మొత్తం రూ.53.5 లక్షల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో స్థిరమైన ఆర్థిక వృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' దార్శనికతతో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనే మూడు ప్రధాన కర్తవ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

**ప్రధాన కేటాయింపులు, ఆర్థిక అంచనాలు**

2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.53.5 లక్షల కోట్లుగా అంచనా వేయగా, మొత్తం రాబడులు (అప్పులు మినహా) రూ.36.5 లక్షల కోట్లుగా ఉంటాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కేంద్ర నికర పన్ను రాబడులు రూ.28.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 సవరించిన అంచనాల్లో ద్రవ్యలోటు 4.4 శాతంగా ఉంది. స్థూల మార్కెట్ రుణాలు రూ.17.2 లక్షల కోట్లుగా ఉంటాయని తెలిపారు.

**మౌలిక సదుపాయాలకు భారీ కేటాయింపులు**

దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. ప్రభుత్వ మూలధన వ్యయాన్ని (పబ్లిక్ క్యాపెక్స్) గత ఏడాది రూ.11.2 లక్షల కోట్ల నుంచి ఈసారి రూ.12.2 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ భారీ నిధులతో దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాజెక్టులకు ఊతం లభించనుంది. ఇందులో భాగంగా పర్యావరణ అనుకూల ప్రయాణ వ్యవస్థలను ప్రోత్సహించేందుకు ఏడు హై-స్పీడ్ రైల్ కారిడార్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వీటిలో ముంబై-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు కారిడార్లు ఉన్నాయి. దీంతో పాటు తూర్పున డంకుని నుంచి పశ్చిమాన సూరత్ వరకు కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. రాబోయే ఐదేళ్లలో 20 కొత్త జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**రంగాల వారీగా నిధుల కేటాయింపు**

ఈ బడ్జెట్‌లో పలు కీలక రంగాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.

**బయోఫార్మా:** బయోఫార్మా రంగంలో భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో 'బయోఫార్మా శక్తి' పథకాన్ని ప్రకటించారు. దీనికోసం రాబోయే ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయించారు.

**ఎంఎస్ఎంఈ:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రూ.10,000 కోట్లతో 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**ఎలక్ట్రానిక్స్:** ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పథకం కోసం కేటాయింపులను రూ.40,000 కోట్లకు పెంచారు.

**పరిశ్రమలు:** కంటైనర్ల తయారీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ఐదేళ్ల కాలానికి రూ.10,000 కోట్లు కేటాయించారు.

**పర్యావరణం:** కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సీసీయూఎస్) టెక్నాలజీల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.20,000 కోట్లు కేటాయించారు.

**పట్టణాభివృద్ధి:** నగర ఆర్థిక ప్రాంతాల (సిటీ ఎకనామిక్ రీజియన్స్) అభివృద్ధి కోసం ఒక్కో ప్రాంతానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్లు కేటాయించనున్నారు.

**పన్నులు, ఇతర ప్రతిపాదనలు**

పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కల్పించేందుకు పలు సంస్కరణలు ప్రతిపాదించారు. ఏప్రిల్ 2026 నుంచి 'కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025' అమల్లోకి రానుంది. విదేశీ పర్యటన ప్యాకేజీలపై టీసీఎస్ రేటును 2 శాతానికి తగ్గించారు. వ్యక్తిగత వినియోగం కోసం దిగుమతి చేసుకునే వస్తువులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 20% నుంచి 10%కి తగ్గించడం ద్వారా సామాన్యులకు ఊరట కల్పించారు.

క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే 17 రకాల మందులపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ని 0.02% నుంచి 0.05%కి పెంచారు. మొత్తం మీద ఈ బడ్జెట్, దీర్ఘకాలిక వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా మౌలిక వసతులు, తయారీ రంగాలపై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

**హైదరాబాద్ సహా వివిధ నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లు**

ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 1. పుణే-హైదరాబాద్, 2. హైదరాబాద్-బెంగళూరు, 3. హైదరాబాద్-చెన్నై, 4. ముంబై-పుణే, 5. బెంగళూరు-చెన్నై, 6. ఢిల్లీ-వారణాసి, 7. వారణాసి-సిలిగురి కారిడార్లను ప్రకటించారు. వారణాసి, పాట్నాలలో షిప్ రిపేర్ కర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉపాధికి పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ కోసం బ్యాంకింగ్ రంగంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. టెక్స్‌టైల్ రంగం కోసం 5 సూత్రాలతో ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రంగం కోసం వచ్చే ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. సూక్ష్మతరహా పరిశ్రమల కోసం రూ.2 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మూడు ఆయుర్వేద ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యువత కోసం వైద్య రంగంలో కొత్త కోర్సులను తీసుకు రానున్నట్లు తెలిపారు.

# ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆదివారం నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), కేసీఆర్‌ను దాదాపు 4 గంటల 50 నిమిషాల పాటు విచారించింది. విచారణ అనంతరం ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నిందితులు ఇచ్చిన సమాచారం, వాంగ్మూలాల ఆధారంగా సిట్ అధికారులు కేసీఆర్‌పై ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మొత్తం విచారణ ప్రక్రియను సిట్ అధికారులు ఆడియో, వీడియో రికార్డింగ్ చేశారు. విచారణ పూర్తయిన తర్వాత సిట్ బృందం కేసీఆర్ నివాసం నుంచి వెనుదిరిగింది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై ఈ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురిని సిట్ విచారించింది. నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగానే మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారించినట్టు తెలుస్తోంది. నందినగర్ నివాసం నుంచి ఎర్రవల్లి బయల్దేరిన కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నంది నగర్ లోని కేసీఆర్ నివాసంలోనే సిట్ అధికారులు ఆయనను విచారించారు. విచారణ అనంతరం ఆయన ఎర్రవల్లి ఫాంహౌస్ కు బయల్దేరి వెళ్లారు. సిట్ విచారణ సందర్భంగా నంది నగర్ లోని కేసీఆర్ నివాసం వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చాయి. విచారణ ముగిసిన అనంతరం, కేసీఆర్ తన నివాసం బాల్కనీలో నిలబడి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం, బీఆర్ఎస్ ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. మున్సిపల్ ఎన్నికల గురించి వారికి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగానే ఉందని, అయితే, అసమ్మతి లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పలువురు నేతలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని, అందరినీ కలుపుకునిపోవాలని సూచించారు. సిట్ అధికారులు ఇవాళ కేసీఆర్ ను దాదాపు 5 గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆయనను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

### రాష్ట్ర ప్రభుత్వం ఆడించినట్టుగా

# సిట్ ఆడుతోంది

- మొదటి పేజి తరువాయి

డైవర్షన్, సబ్ వెర్షన్, పర్ వర్షన్. ఇది ఈ రాష్ట్రంలో రెండేళ్లుగా జరుగుతున్న కాంగ్రెస్ పాలన తీరు. 8 + 8 గుండుసున్నా అన్నట్టుగా రాష్ట్ర పరిస్థితి ఉంది. కాంగ్రెస్, భాజపా అసమర్థత వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. కేంద్ర బడ్జెట్‌లో గత రెండు సార్లు దక్కింది సున్నా, ఈ సారి కూడా రాష్ట్రానికి గుండుసున్నా అని తెలుసు కాబట్టే ఆగమేఘాల మీద విచారణ తెరపైకి తెచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఒక్కరూ స్పందించలేదు. ప్రజల్లో అపోహలు, అసత్యాలు సృష్టించేందుకే సిట్ విచారణ పేరుతో నాటకాలు సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆడించినట్టుగా సిట్ ఆడుతోంది. చట్ట ప్రకారం కేసీఆర్ ఉన్న చోటే విచారణ జరగాల్సి ఉంది. మేం కోర్టుకు వెళ్తే మాకు అనుకూలంగా తీర్పు వచ్చే అవకాశం ఉంది. అయినా, చట్టాన్ని గౌరవిస్తూ కేసీఆర్.. సిట్ విచారణకు హాజరయ్యారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల గురించి పట్టించుకునేవారే లేరు. ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను గంజాయి ముఠా చంపితే కూడా పట్టించుకునేవారు లేరు. మేడారం జాతరలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు. సిట్ విచారణల పేరుతో కాలక్షేపం చేయడమే కాంగ్రెస్ ఉద్దేశం. దిల్లీకి 50..60 ట్రిప్పులు కొట్టారు గానీ, సాధించిందేమీ లేదు. ఇకనైనా డైవర్షన్ రాజకీయాలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలి" అని కేటీఆర్ అన్నారు.

## అమెరికాతో యుద్ధం కోరుకోవడం లేదు

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపి.. అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ నాయకులు అశాంతిని రేకెత్తిస్తున్నారని ఆరోపించారు. అయితే, అగ్రరాజ్యంతో తాము యుద్ధం కోరుకోవడం లేదన్నారు. స్థానిక మీడియాలో ప్రసారమైన వీడియోలో పెజెష్కియాన్ (మీుంశీబఎ ూావఓవంష్ట్రఎఱఖఅ) మాట్లాడుతూ.. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, యూరప్ నేతలు మా సమస్యలను లక్ష్యంగా చేసుకున్నారు. మా ప్రజలను రెచ్చగొట్టి.. దేశాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నించారు. ఇప్పటికీ ప్రయత్నిస్తున్నారు" అని ఆరోపించారు. ఇరాన్‌లో జరిగిన ఆందోళనలు కేవలం సామాజిక నిరసనలు కావని అందరికీ తెలుసన్నారు. ఇక, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తాహ్ ఎల్‌సిసితో.. పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాతో తాము యుద్ధం కోరుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్‌కు గానీ, అమెరికాకు గానీ సంఘర్షణలు ప్రయోజనకరం కావని వ్యాఖ్యానించారు.

**చర్చలకు వచ్చిన ఇరాన్: ట్రంప్**

మరోవైపు, ఇరాన్ తమతో చర్చలకు వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆయన ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "వారు మాతో మాట్లాడుతున్నారు. ఏదైనా ఒప్పందం జరుగుతుందో లేదో చూడాలి. మొత్తంగా ఏం జరుగుతుందో చూద్దాం" అన్నారు. అయితే, అమెరికా యుద్ధనౌకలు ఇరాన్ దిశగా కదులుతున్నాయని పరోక్షంగా హెచ్చరికలు చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా దాడి ప్రణాళికల గురించి ఇప్పుడే ఏం చెప్పలేమన్నారు.

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి

# తీవ్ర అన్యాయం జరిగింది

- మొదటి పేజి తరువాయి

వంటి కీలక ప్రాజెక్టులకు నిధులు వస్తాయని ఆశించామని, కానీ కేంద్రం మొండిచెయ్యి చూపిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఫార్మా హబ్‌గా గుర్తింపు పొందిందని, కరోనా సమయంలో భారత్ బయోటెక్ ప్రపంచానికే వ్యాక్సిన్లు అందించిందని గుర్తుచేశారు. అయినా ఫార్మా హబ్ కార్యక్రమాల్లో తెలంగాణకు చోటు దక్కకపోవడం దారుణమన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి బడ్జెట్‌లో రూ.40,000 కోట్లు కేటాయించినా, ఇప్పటికే అభివృద్ధి చెందిన హైదరాబాద్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆడియో-వీడియో, గేమింగ్, కామిక్స్‌కు కేంద్రమైన హైదరాబాద్‌ను కాదని, 'ఆరెంజ్ ఎకానమీ' కార్యకలాపాలను ముంబైకి తరలించడం అన్యాయమని అన్నారు.

అంతేకాకుండా, టూరిజం, మెడికల్ హబ్, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి రంగాల్లోనూ తెలంగాణను విస్మరించారని ఆరోపించారు. సెమీకండక్టర్ యూనిట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధానిని కోరినా, ఆ ప్రాజెక్టులను ఇతర రాష్ట్రాలకు కేటాయించి తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిందని భట్టి విమర్శించారు. తమకు 4 శాతం ఆర్థిక లోటుకు అనుమతివ్వాలని కోరితే నిరాకరించిన కేంద్రం, తనకు తానుగా 4.3 శాతం ఆర్థిక లోటు నిర్దేశించుకుందని దుయ్యబట్టారు. "తెలంగాణ ఈ దేశంలో అంతర్భాగం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఎంపీలందరూ పార్టీలకు అతీతంగా ఏకమై, నిధుల కేటాయింపు కోసం ప్రధాని, ఆర్థిక మంత్రిపై ఒత్తిడి తేవాలని భట్టి విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. "ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు... వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్‌పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో.. షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేష్ అభివర్ణించారు.

అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు. సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తున్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్‌తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశం లేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె అభివర్ణించారు.

ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని ఆరోపించారు. "ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనది. విద్యా రంగానికి కేటాయింపులు లేవు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారు. ఇది పూర్తిగా అబద్ధాల కుప్ప" అని మమత తీవ్రంగా విమర్శించారు.

పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆమె ఆరోపించారు. "మా రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు. జీఎస్టీ రూపంలో మా డబ్బును వారే తీసుకెళ్లి, తిరిగి మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు వారికి లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు

### కేసీఆర్ రాజు కాదు.. సాధారణంగా

# ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ

- మొదటి పేజి తరువాయి

చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. కేసీఆర్ ఏమీ రాజు కాదని.. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ సాధారణంగానే జరుగుతోందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి ఇప్పుడు ఏజ్ పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సినీ తారల ఫోన్లు ట్యాప్ చేసి.. బ్లాక్ మెయిల్ చేశారని.. వ్యాపారులు, కాంట్రాక్టర్లను బెదిరించి పైసలు వసూలు చేశారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కోసమే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని.. నోటీసులిస్తే, విచారణకు వస్తే సరిపోతుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ఇరుక్కుపోయారని.. తప్పు చేస్తే జైలుకు పోక తప్పదని చరిత్ర చెబుతోందని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్ హయాంలో అత్యంత ఘోరమైన ఫోన్ ట్యాపింగ్ నేరం చేశారని.. ఉగ్రవాదుల మీద తప్ప, ఇతరుల ఫోన్లు ట్యాప్ చేయొద్దని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి ప్రముఖుల సంసారాల్లో తొంగి చూశారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్ పాలనలో అనేక కుంభకోణాలు జరిగాయని.. విచారణకు రమ్మంటే ర్యాలీలు ఎందుకని ప్రశ్నించారు మహేష్ కుమార్ గౌడ్.



**సిట్ విచారణ పేరుతో కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడంపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు.**

**నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ.**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ నోటీసులు పంపించి, విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్న తీరుపై నిరసనగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు

# పెన్ పవర్



## తెలంగాణ రౌండప్







# భగ్గుమన్న తెలంగాణ!



**కేసీఆర్ గారిపై అక్రమ కేసు, కాంగ్రెస్ సర్కార్ కక్షసాధింపు చర్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన ప్రజాగ్రహం.**

**ఊరూరా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం..**

**తెలంగాణ వ్యాప్తంగా నిరసనలతో హోరెత్తిన గులాబీ శ్రేణులు.**

**రాజకీయ కక్షతో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై వేధింపులకు దిగిన కాంగ్రెస్ సర్కార్‌పై తెలంగాణ వ్యాప్తంగా నిరసనల సెగ.గ్రామ గ్రామాన నిరసనలు, మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో రాస్తారోకోలు, ర్యాలీలు.. ప్రభుత్వ వైఖరిపై వ్యతిరేక నినాదాలు.. రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు.**

హైదరాబాద్ పెన్ పవర్:



**దేవరకొండ పట్టణంలో...**

అక్రమ కేసులతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని వేధిస్తున్న కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గపు వైఖరిని నిరసిస్తూ.. బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

**నల్గొండ జిల్లాలో..**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై అక్రమ కేసులో నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిన్నంటిన నిరసనలు కేసీఆర్ గారికి మద్దతుగా పల్లె నుంచి పట్నం వరకు కదం తొక్కిన జనం గ్రామగ్రామాల్లో ధర్నాలు, రాస్తారోకోలు, బైక్ ర్యాలీలు, దిష్టిబొమ్మల దహనాలతో నిరసన..

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో..**

ఉద్యమ నేత కేసీఆర్ పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగాకదనభేరి మోగించిన కరీంనగర్‌ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగాడ ధర్నాలు, రాస్తారోకోలు, బైక్ ర్యాలీలు, దిష్టిబొమ్మల దహనాలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడిన బీఆర్ఎస్ శ్రేణులు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో..**

తప్పుడు కేసులో కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలవడంతో అట్టుడుకిన ఆదిలాబాద్ జిల్లాఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గులాబీ శ్రేణుల ఆందోళనధర్నాలు, రాస్తారోకోలు, బైక్ ర్యాలీలు, దిష్టిబొమ్మల దహనాలతో ఎక్కడికక్కడ నిరసన జోరు

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో..**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి అక్రమ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులుఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీగా బైక్ ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనాలు

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో..**

రాజకీయ కక్షతో ఆధారాలు లేని అక్రమ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని విచారణకు పిలవడంపై నిజామాబాద్ జిల్లాలో నిరసనల జోరుదిష్టిబొమ్మల దహనాలు, రాస్తారోకోలు, ధర్నాలతో దద్దరిల్లిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో..**

తప్పుడు కేసులో కేసీఆర్‌కి సిట్ నోటీసులపై భగ్గుమన్న ఓరుగల్లు గడ్డ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళనలు

**ఉమ్మడి మెదక్ జిల్లాలో..**

మెతుకుసీమలో ఉమ్మడి మెదక్ జిల్లాలో మిన్నంటిన బీఆర్ఎస్ నిరసనలుఎక్కడికక్కడ రేవంత్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసిన గులాబీ శ్రేణులు






01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే


' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

మధుబాబు చికిలే జాతీయ డైరెక్టర్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ సభ్యులు..

# "పెన్ పవర్" అప్పుడే చెప్పింది..

**ముందు చూపుతో రాసిన మాట..! నేడు చట్టంగా మారింది..!**

**మాసిక ధర్మ పరిశుభ్రతకు రాజ్యాంగ హక్కును కల్పించిన సుప్రీంకోర్టు..**

- ఆర్టికల్ 21 పరిధిలోకి మాసిక ధర్మ పరిశుభ్రతను చేర్చింది..
- 28 మే 2022న 'పెన్ పవర్' దినపత్రికలో ప్రచురితమైన వ్యాసానికి న్యాయం..
- మాసిక ధర్మ పరిశుభ్రత జీవించే హక్కులో భాగమని సుప్రీంకోర్టు స్పష్టం..
- "ఇది దయ కాదు..! దానం కాదు..! మహిళల హక్కుగా" కోర్టు స్పష్టీకరణ..
- బాలికల చదువు, మహిళల ఆరోగ్యం రాజ్యాంగ పరిరక్షణలోకి వస్తాయి..
- మౌనం వీడి హక్కుల కోసం మాట్లాడాల్సిన సమయం వచ్చిందని సుప్రీంకోర్టు వ్యాఖ్య..
- జాతీయ డైరెక్టర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యుడు మధుబాబు చికిలే..
- ఈ సున్నిత అంశాన్ని రుతుక్రమ దినోత్సవం 28మే 2022 సందర్భంగా ప్రత్యేక వ్యాసం.
- ప్రచురించిన "పెన్ పవర్ పత్రిక"కు మధుబాబు చికిలే ప్రత్యేక కృతజ్ఞతలు..

-4 లో

# దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా బడ్జెట్

**హైస్పీడ్ రైలు కారిడార్లు తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ విషయం**



-5 లో

# "పెన్ పవర్" అప్పుడే చెప్పింది



మధుబాబు చికిలే
జాతీయ డైరెక్టర్, వరల్డ్
హ్యూమన్ రైట్స్
సభ్యులు..

## ముందు చూపుతో రాసిన మాట..! నేడు చట్టంగా మారింది..!

## మాసిక ధర్మ పరిశుభ్రతకు రాజ్యాంగ హక్కును కల్పించిన సుప్రీంకోర్టు..



### రాజ్యాంగంలో ఆర్టికల్-21 అంటే ఏమిటి..?

మాసిక ధర్మం గురించి మౌనమే, మహిళల హక్కుల మీద దాడి చేసిందని, సామాజిక వేత్త మధుబాబు చికిలే చెప్పిన విషయాన్ని.. ఇప్పుడు సుప్రీంకోర్టు అదే విషయాన్ని రాజ్యాంగ భాషలో చెప్పింది.. అసలు ఆర్టికల్ 21 అంటే ఏమిటి..? ఆర్టికల్ 21 అంటే కేవలం బ్రతకడం కాదు.. గౌరవంగా బ్రతకడం. ఆరోగ్యంతో బ్రతకడం. వివక్ష లేకుండా బ్రతకడం. మాసిక ధర్మ సమయంలో పరిశుభ్రత లేకుండా జీవించమంటే, అది గౌరవం కాదు.. ఇన్ఫెక్షన్ల మధ్య జీవించమంటే, అది జీవితం కాదు.. అందుకే ఈ తీర్పు చారిత్రాత్మకంగా నిలుస్తుందని మధుబాబు చికిలే హర్షం వ్యక్తం చేశారు... ఈ తీర్పు సమాజానికి ఇచ్చిన సందేశం.. మూడు వర్గాలకు స్పష్టమైన హెచ్చరికగా పేర్కొన్నారు..

ప్రభుత్వాలకు పథకాలు సరిపోవు, అమలు కూడా అవసరమే.. ప్రతి స్కూల్‌లో, హాస్టల్‌లో, పబ్లిక్ ప్లేస్‌లో సౌకర్యాలు ఉండాలి.. సమాజంలో మాసిక ధర్మంపై అవహేళన నేరంగా భావించాలి.. బాలికలను వెనక్కి నెట్టే ఆలోచనలు మనందరికీ రాజ్యాంగ విరుద్ధం.. మౌనం విడిచిపెట్టాలి, హక్కుల గురించి మాట్లాడాలి.. ముందుచూపు ఉన్న ఆలోచనలకే చరిత్ర విలువ నిస్తుంది..



ఇందిరమ్మ కాలనీలో
కూల్చివేతలు..

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శనివారం 28 మే 2022 పేజీలు :8

నాతల్లికీ, చెల్లికీ, భార్యకీ మరియు కూతురికీ
సాధారణంగా జరిగే ఈ రుతుస్రావ ప్రక్రియ గురించి
బాహాటంగా మాట్లాడడానికి
నేను సిగ్గుపడను
Let us talk about periods

ఋతుక్రమ ఆరోగ్యం
పరిశుభ్రత దినోత్సవం

మౌనాన్నివీడండి..అపోహలు చేదించండి..

- నేడు ప్రపంచ ఋతు ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవం..
- ఋతు క్రమంపై అవగాహన రాహిత్యంతో పలురకాల అనారోగ్యానికి గురవుతున్నారు..
- విద్యాసంస్థలలో పారిశుధ్య నిర్వాహణ లేమితో ఋతుక్రమ దినాలలో ఇబ్బందులు..
- జర్మనీకి చెందిన వాష్ అనే సంస్థ 2014 నుండి ఋతుక్రమ ఆరోగ్య, పరిశుభ్రతపై అవగాహన.
- మహిళలు పనిచేసే ప్రదేశాలలో వసతులు లేకపోవడంతో కిడ్నీ,హైనిక్ సమస్యలు..

మధుబాబు చికిలే..
సామజిక కార్యకర్త.

పెన్ పవర్ epaperpenpower.in
28 May 2022 - Page 1



28 శనివారం, మే 2022 పెన్ పవర్ తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP 3


ఋతుక్రమ ఆరోగ్యం..పరిశుభ్రత దినోత్సవం..

WORLD MENSTRUAL HYGIENE DAY


28 May MENSTRUAL HYGIENE DAY
#NoMoreLimits
Empowering women and girls through good menstrual hygiene

పెన్ పవర్ epaperpenpower.in
28 May 2022 - Page 3

- ఆర్టికల్ 21 పరిధిలోకి మాసిక ధర్మ పరిశుభ్రతను చేర్చింది..
- 28 మే 2022న 'పెన్ పవర్' దినపత్రికలో ప్రచురితమైన వ్యాసానికి న్యాయం..
- మాసిక ధర్మ పరిశుభ్రత జీవించే హక్కులో భాగమని సుప్రీంకోర్టు స్పష్టం..
- "ఇది దయ కాదు..! దానం కాదు..! మహిళల హక్కుగా" కోర్టు స్పష్టీకరణ..
- బాలికల చదువు, మహిళల ఆరోగ్యం రాజ్యాంగ పరిరక్షణలోకి వస్తాయి..
- మౌనం వీడి హక్కుల కోసం మాట్లాడాల్సిన సమయం వచ్చిందని సుప్రీంకోర్టు వ్యాఖ్య..
- జాతీయ డైరెక్టర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యుడు మధుబాబు చికిలే..
- ఈ సున్నిత అంశాన్ని రుతుక్రమ దినోత్సవం 28మే 2022 సందర్భంగా ప్రత్యేక వ్యాసం.
- ప్రచురించిన "పెన్ పవర్ పత్రిక"కు మధుబాబు చికిలే ప్రత్యేక కృతజ్ఞతలు..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 1:** కొన్ని విషయాలు కాలానికి ముందే కనిపిస్తాయి.. అవి ఆ రోజు సమాజానికి "అవగాహన"గా అనిపిస్తాయి.. కొంత కాలం గడిచాక అదే విషయం "హక్కు"గా మారుతుందని నిరూపితమైంది.. "28 మే 2022"న ప్రపంచ మాసిక ధర్మ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మాసిక ధర్మ పరిశుభ్రత ప్రాధాన్యతపై..! జాతీయ డైరెక్టర్‌వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులుమధుబాబు చికిలే రాసిన ఒక వ్యాసానికి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ప్రాణం పోసింది.. ఆ రోజు(2022 మే 28) అదో సామాజిక ఆవేదన.. నేడు భారత సుప్రీంకోర్టు తీర్పుతో అది చట్టబద్ధమైన మౌలిక హక్కు.ఈ మార్పు చూస్తే కలిగే సంతోషం మాటల్లో చెప్పలేనిది.. ఎందుకంటే ఇది నిరూపితమైంది. అంటూ మధుబాబు చికిలే "పెన్ పవర్" దినపత్రికతో మాట్లాడిన మాటల్లో ఉత్సాహమే కనిపించింది.. తను ముందు చూపుతో రాసిన మాటలు, ఒక రోజు న్యాయంగా మారతాయనినాటి ప్రశ్నలకు ఇప్పుడు సుప్రీంకోర్టు సమాధానం చెప్పింది.. 2022లో "పెన్ పవర్" దిన పత్రికలో వ్యాసం రాస్తూ ఒక ప్రశ్నను స్పష్టంగా లేవనెత్తిన అంశాలు ఆయన గుర్తు చేశారు.. మాసిక ధర్మ సమయంలో పరిశుభ్రత లేకపోతే, ఆరోగ్యం దెబ్బతింటే, చదువు మానేయాల్సి వస్తే..! ఇది కేవలం సామాజిక సమస్యేనా..? లేదా ఇది మౌలిక హక్కుల ఉల్లంఘనగా భావించాలా..? నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఆ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇచ్చింది..



ఇది దయ కాదు..!
దానం కాదు..!
జీవించే హక్కులో
భాగమే..!



మాసిక ధర్మ పరిశుభ్రత అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కులో భాగమే నని..! ఇది దయ కాదు. ఇది దానం కాదు..ఇది ఒక హక్కుగా సుప్రీంకోర్టు స్పష్టీకరించింది.. మహిళల శరీరం రాజకీయ అంశం కాదు మానవ హక్కుల అంశంగా కోర్టు పేర్కొంది.. మాసిక ధర్మాన్ని మన సమాజం చాలా కాలం ఒక "నిషేధిత అంశం"గా చూసింది.. మాట్లాడకూడదు, అడగకూడదు, చెప్పకూడదు. దాని ఫలితం అత్యంత దాష్టికంగా తయారైంది.. బాలికలు రుతుక్రమం సమయంలో స్కూల్ మానేయడం, ఫలితంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడం, ఆత్మగౌరవం కోల్పోవడంసమాజం నుంచి వేరుపడటం ఇవన్నీ ఒకే విషయం చెబుతున్నాయి.. ఈ సున్నిత అంశాన్ని ప్రధాన పేజీలో రూతుక్రమ దినోత్సవం 28మే 2022 సందర్బంగా ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురించిన "పెన్ పవర్ పత్రిక" యాజమాన్యానికి మధుబాబు చికిలే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..



## గ్రామీణ మహిళలకు ఈ హక్కులు తెలియాలి..

2022లో పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన ఒక వ్యాసం..! 2025లో ఇదో న్యాయ ప్రకటనగా మారింది.. ఇదొక బలమైన నమ్మకం.. సరైన సమయంలో చెప్పిన మాట వినబడకపోవచ్చు.కానీ సరైన మాట ఎప్పటికైనా గెలుస్తుంది.

ఈ రోజు ఈ తీర్పు చూసి కలిగిన సంతోషం వ్యక్తిగతం కాదు. ఇదొక ఉద్యమానికి ఇచ్చిన న్యాయ ప్రకటనగా చెప్పవచ్చు అంటూ, మధుబాబు చికిలే భావోద్వేగ భరితమైన మాటలను రాయలన్నా అక్షరాలు సరిపోవు కాబోలు.. అయినప్పటికీ ఇది ముగింపు కాదు, ఆరంభం మాత్రమే..! ఈ స్ఫూర్తితో ఇంకా ఎంతో చేయాలి, ఏదో సాధించాలనే ఆత్రుత ఆయనలో కనిపించింది.. మాసిక ధర్మ విద్యను పాఠ్యాంశంగా చేర్చాలి.. గ్రామీణ మహిళలకు ఆరోగ్య హక్కులు అందాలి.. బాలికల చదువు మాసిక ధర్మం వల్ల ఆగకూడదు.. ఈ రోజు ఒక హక్కు సాధించామంటే..! రేపు ఆ హక్కు ప్రతి మహిళ జీవితంలో కనిపించాలి.. మాసిక ధర్మం మహిళల బలహీనత కాదు.సమాజం చూపించిన నిర్లక్ష్యమే బలహీనత.. ఈ విషయాన్ని ఈ రోజు రాజ్యాంగమే చెప్పింది.. మాసిక ధర్మ పరిశుభ్రత జీవించే హక్కులో భాగమే..నాడు ముందు చూపుతో రాసిన మాట ఈ రోజు చట్టంగా మారింది.ఇదే నిజమైన సంతోషం.. ఇదే ఇంకా ముందుకు నడిపించే స్ఫూర్తి..

# కనుల పండువగా 'కళ్యాణ' మహోత్సవం!

- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- కూసుమంచిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:**మండల కేంద్రంలో ఆధ్యాత్మిక పరవశం వెల్లివిరిసింది. శ్రీ స్వామివార్ల తిరుకళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

పట్టువస్త్రాల సమర్పణ

ఈ వేడుకకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వామివార్ల కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆయన పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

లోక కళ్యాణమే లక్ష్యం

పూజల అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "స్వామివారి కృపతో కూసుమంచి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని" ఆకాంక్షించారు. శాంతి, సమృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం.

**పెన్ పవర్, ఫిబ్రవరి, 1**



భద్రాచల పట్టణానికి పక్కనే ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల పంచాయతీ గొల్లగట్ట గ్రామం మన జిల్లా ప్రజలకే కాకుండా రాష్ట్రంలో కూడా ఎంతో పేరున్న ఊరు మా గ్రామంలో ఫిబ్రవరి 26, 27, 28 తారీకుల్లో నాభిశిల బొడ్రాయి శ్రీముక్తేశ్వరి ముత్యాలమ్మ తల్లి పోతురాజు స్వామి అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి ఆదివారం శంకుస్థాపన చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి బండారు శ్రీకాంత్ వారి కుమార్తెలు యువన సుస్మిత మోక్షిత నాగశ్రీ ఊరి పెద్దలు పూణెం పసయ్య, గొంది ప్రసాద్, గొంది ఆదినారాయణ, కారం వెంకటేష్, మడివి రామారావు, పోడియం చిన్నారావు, గొంది వెంకటేష్, గొంది రామారావు, గుండి భాస్కర్, సల్లం గణేష్, కల్లూరి కృష్ణ, పూణెం శ్రీను గ్రామ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాలని చుట్టుపక్కల ప్రజలు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ద

# సిట్ విచారణకు కేసీఆర్‌ను పిలవడం సబబుకాదు: గుబ్బప్ప మచ్చెందర్

**పెన్ పవర్, ఫిబ్రవరి, 1**





సిట్ విచారణ పేరుతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర ను పిలవడం సబబుకాదని జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుబ్బప్ప మచ్చెందర్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి రాజీవ్ చౌక్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గుబ్బప్ప మచ్చెందర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు.

సాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు, రైతు సంక్షేమం వంటి రంగాల్లో కేసీఆర్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్‌పై సిట్ విచారణల పేరుతో వేధింపులు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా బడ్జెట్

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. బడ్జెట్ ప్రకటన అనంతరం ఆదివారం దిల్లీలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..'బడ్జెట్-2026 ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది. రక్షణరంగాన్ని మరింత శక్తిమంతం చేస్తుంది. దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రకటిస్తే అందులో మూడు హైదరాబాద్ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇది తెలంగాణ ప్రజలు గర్వించాల్సిన విషయం. అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరానికి మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు రావడం సంతోషకరం. బడ్జెట్‌లో ప్రకటించిన బయోఫార్మా శక్తి కార్యక్రమం ద్వారా హైదరాబాద్ నగరానికి మేలు జరుగుతుంది. ఎరువుల సబ్సిడీకి గతంకంటే రూ.7 వేల కోట్ల కేటాయింపులు పెరిగాయి.తెలంగాణకు పన్నులవాటా 13.5% పెరిగింది. భారతీయ వస్త్రపరిశ్రమకు చేయూతనివ్వాలని కేంద్రం నిర్ణయించడంవల్ల వరంగల్ మెగా టెక్స్‌టైల్‌పార్క్‌కు ఎంతో మేలు జరుగుతుంది. జిల్లాకో బాలికల హాస్టల్ ప్రకటించినందున తెలంగాణలోని 33 జిల్లాలకు 33 హాస్టళ్లు వస్తాయి. హైదరాబాద్‌లాంటి నగరాలకు రూ.వెయ్యికోట్లకు మించి మున్సిపల్ బాండ్లు రైజ్ చేయగలిగితే కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.100 కోట్ల ప్రోత్సాహకం లభిస్తుంది. రాష్ట్రప్రభుత్వం మెట్రో విలీన కార్యక్రమాన్ని పూర్తిచేసి రెండోదశకు తగిన డీపీఆర్ అందిస్తే కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటుంది' అని తెలిపారు.

**రెండేళ్లుగా ఫోన్ ట్యాపింగ్ సాగదీత**

ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తును సాగదీస్తున్నారని, కాంగ్రెస్, భారాస పార్టీలపై ప్రజల్లో విశ్వాసం పోయిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాజపా మంచి ఫలితాలను సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# విద్య జీవితాన్ని మార్చే ఆయుధం.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:**విద్య జీవితాన్ని మార్చే ఆయుధం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.ఆదివారం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 212 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్య అనేది జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. 10వ తరగతిలో వచ్చే మార్కులు మాత్రమే జీవిత విజయానికి కొలమానం కాదని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో స్థిరపడినప్పుడే నిజమైన విజయాన్ని పొందినట్టు అవుతుందని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఎస్సీ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్ల సూచనలను పాటిస్తూ నిరంతర కృషితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ ప్రేరణ, శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడుతాయని కలెక్టర్ తెలిపారు.

అనంతరం సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన బోధన అంశాలపై శిక్షణ అందించారు. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అధ్యాయాలు, ప్రశ్నల రూపకల్పన, సమయ నిర్వహణ, పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలి అనే అంశాలపై వివరంగా బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించే విధంగా మార్గదర్శనం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ. శ్రీలత, సహాయ సంక్షేమ అధికారులు కొప్పుల హనుమంతరావు, సిహెచ్. అక్షయ్, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆర్.వి.ఆర్. ప్రసాద్, నరసింహారావు, సాయి చరణ్, నాగలక్ష్మి మరియు బోధన సిబ్బంది తారాచంద్, మోహన్ రావు, దస్తగిరి, బి.వి.ఎల్. కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ & డ్రైవ్‌డ 340 మందిపై కేసులు





**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.

ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 340 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 275 ద్విచక్ర వాహనదారులు, 14 ఆటోలు, 48 కార్లు, 03 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.

బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 273 మంది 35 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 46 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 21 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.

వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.

మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.

గత వారం (26.01.202631.01.2026)లో మొత్తం 257 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 12 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 240 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# పరిపాలన చేతకాక, SIT అక్రమ కేసులు కబర్దార్

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.





**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:**బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...

కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని

పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నది

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ నాయకులు, నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# వార్షికోత్సవ మహోత్సవాలకు శ్రీనివాస్ రెడ్డి కి, ఆహ్వాన పత్రిక అందజేసిన, సర్పంచ్ రాజి రెడ్డి



**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:**చేగుంట మండలం బోనాల కొండాపూర్ లో గ్రామంలో జరుగనున్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి వార్షిక మహోత్సవాలకు రావాలని, చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని, చేగుంట మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, ఆహ్వాన పత్రిక వారికి అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, తోట రమేష్, తదితరులు పాల్గొన్నారు

# నాయకపోడు నిరుద్యోగ యువతకు గురుశిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం.

**జిల్లా కలెక్టర్ జితిష్ వి. పాటిల్.**



**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన నాయకపోడు మాస్కుల తయారీ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితిష్ వి. పాటిల్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్‌లో తయారవుతున్న నాయకపోడు మాస్కుల తయారీ ప్రక్రియను పరిశీలించి, కళాకారుల తో పరస్పరంగా మాట్లాడి వారి అనుభవాలు, సమస్యలు,అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదారం గ్రామంలో తయారవుతున్న నాయకపోడు మాస్కులు నాయకపోడు సంస్కృతి, సంప్రదాయ కళలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు. ఈ సంప్రదాయ హస్తకళను పరిరక్షిస్తూ మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు, మండలంలో ఉన్న నాయకపోడు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో "గురుశిష్య హస్తశిల్ప శిక్షణ కార్యక్రమం"ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమవుతుందని, తొలి దశలో 30 మంది నాయకపోడు నిరుద్యోగ యువతీయువకులతో రెండు నెలలపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే ప్రతి శిక్షణార్థికి రోజుకు రూ.300/- చొప్పున స్కాలర్‌షిప్ అందజేయ బడుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో సంప్రదాయ నాయకపోడు మాస్క్ తయారీతో పాటు నాణ్యత మెరుగుదల, ఆధునిక డిజైన్‌లు, మార్కెటింగ్ అంశాల పై కూడా ప్రాయోగిక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణార్థులు స్వయం ఉపాధి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంప్రదాయ హస్తకళలకు మార్కెట్ అవకాశాలు పెంచడంతో పాటు స్థానిక యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి డీఆర్‌డీఏ నుంచి ఏపీఎం ఆర్. ఉపేందర్ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్ శిక్షణను అందిస్తారని, గురుశిష్య విధానంలో ప్రాయోగికంగా నైపుణ్యాలు నేర్పిస్తారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్, డీఆర్‌డీఏ ఏపీఎం రామ్ కుమార్, సీసీ ఉపేందర్, మాస్క్ తయారీ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే లేడు కాంగ్రెస్ ఎంపీ లేడు అయినా అభివృద్ధి పాదంలో ఉప్పల్ నియోజకవర్గ
- ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్లో గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉండేది నియోజకవర్గం అనాథగా మారేది. ఒక్క రూపాయి నిధులు ఇవ్వకపోయేది.కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.అందుకు ఉదాహరణ మా ఉప్పల్ నియోజకవర్గం.కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యే లేడు, ఎంపీ లేడు.అయినా అన్న గీ ఇబ్బంది ఉంది అని అడగ్గానే సీఎం రేవంతన్న నిధులు ఇస్తున్నారు.ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ గల్లీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పనుల జాతర గతంలో ఏనాడు కనిపించలేదు.పార్టీ ఏదైతే ఏంది,వారంతా నా ప్రజలు.ఈ తెలంగాణ బిడ్డలు,ఈ నగర వాసులు.వాళ్ళకు పనులు కావాలి,సంక్షేమ ఫలాలు అందాలి,పార్టీలతో రాజకీయం ఎన్నికలప్పుడు చేద్దాం. ఇప్పుడంతా అభివృద్ధి ఆలోచనే అని సీఎం రేవంతన్న ఇచ్చిన భరోసా అది.అని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి,అన్నారు

## ఇసుక టాక్టర్స్ ను సీజ్ చేసిన పోలీసులు



**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** చింతకాని మండల పరిధిలో చిన్న మండవ మున్నేరు నుండి ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు టాక్టర్స్ ను ఆదివారం నాడు చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ తన సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు అనంతరం స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు

చిన్న మండవ మరియు తిమ్మినేనిపాలెం లో ఇసుక రేవుల వద్ద ఇసుక అక్రమ రవాణా చేయకుండా పోలీస్ మరియు రెవెన్యూ ఆధ్వర్యంలో గాడి కొట్టించడం జరిగింది కావున ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడును.

## అంగరంగ వైభవంగా గోదావరి మాత నదిహారతి...

**గోదావరి మాత నదిహారతి పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..**

**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** మాఘ (వ్యాస పూర్ణిమ)ను పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి అర్చక స్వాముల మంత్రోచ్చారణల తో అంగరంగ వైభవంగా జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో మాఘ (వ్యాస పౌర్ణమి) సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలం లోని చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల జై శ్రీరామ్య నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవి కుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం అర్చక స్వాములు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న



ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, పాపకొల్లు వీరయ్య సారపాక దంపతులు అశోక్ కుమార్ శర్మ భద్రాచలం, శ్రీనిధి గోల్డ్ షాప్ పాల్వంచ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నది హారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. గోదావరి నదిహారతి కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులతో పాటు భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి మనిషా రాహుల్ కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ, దేవస్థానం డి ఈ రవీందర్, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం



**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలంలో ని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా చింతకాని మండలంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేసి శాంతియుతంగా నిరసన తెలియజేయడం జరిగింది.

కెసిఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించిన గులాబీ సైన్యం. పాలన చేతగాక, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నది

తెలంగాణ రాష్ట్రం ఎంతో కృషితో తెచ్చుకున్న అధినేత కేసిఆర్ ని ఎంతో సుభిక్షంగా పరిపాలన చేసిన రైతులు ఎంతో పరిపాలన చేసిన కేసీఆర్ ని రాజకీయ వేధింపులపై చేయడం సరికాదు కేసీఆర్ కి జోలికి వస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్ ...

ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు మండల సర్పంచులు వార్డ్ మెంబర్లు యువజన నాయకులు కెసిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అంబటి రాంబాబు అసభ్యకరమైన వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించిన చింతకాని మండల టిడిపి. కమిటీ

**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు అసభ్యకరమైన పదజాలంతో దూషించడానికి చింతకాని మండల టిడిపి కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలబెట్టడానికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ చింతకాని మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు అమరావతి రాజధాని నిర్మాణం ఆంధ్ర రాష్ట్రానికి వరప్రదాయం అయినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమం తో ముందుకు పోతున్న నారా చంద్రబాబు నాయుడు ని చూసి ఓర్వలేని తనంతో ప్రతిపక్ష నాయకుడు స్థాయిని దిగజార్చుకొని ఈ విధంగా విషపూరితంగా మాట్లాడటం మానుకోవాలని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అంబటి



రాంబాబుకు సరైన రీతిలో బుద్ధి చెప్తారని వారు తెలిపారు ఈ యొక్క విలేకరుల సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు నమ్మక రామారావు సీనియర్ నాయకులు న నక గోపాలరావు కోశాధికారి మల్లెల సత్యనారాయణ బండి ప్రసాదు కూచిపూడి సతీష్ ఎస్కే జానీ మియా తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొని ఖండించినారు

## అంగరంగ వైభవంగా అప్పిరెడ్డిపల్లి లో ప్రసన్నాంజనేయ దేవాలయం లో సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవం.










**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామం పంచాయతీ పరిధిలో ఉన్న అప్పిరెడ్డిపల్లి లో అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం లో ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినారు.

శ్రీ సీతారాముల కళ్యాణం బ్రాహ్మణుల చేత వేదం మంత్రాల ద్వారా సన్నాయి మేళం డప్పు చప్పుళ్లతో వైభవంగా నిర్వహించినారు.

గుడి చైర్మన్ తుమ్మల రవీందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తుమ్మల సత్యనారాయణరెడ్డి తుమ్మల కృష్ణార్జున రెడ్డి తుమ్మల శ్రీకాంత్ రెడ్డి తుమ్మల కర్ణాకర్ రెడ్డి తుమ్మల సుదర్శన్ రెడ్డి మోదాల వెంకటేశం తదితరులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని.

ఈ మహోత్సవ వేడుకలు కనూలార తిలకించి భగవంతుని ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి




**పెన్ పవర్, ఫిబ్రవరి, 1:** ఉప్పల్ లోని కాప్రా బీరప్ప గడ్డ లో ఇస్రాద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ఉప్పల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందముల పరమేశ్వర్‌రెడ్డి.హాజరయ్యారు.చిలకనగర్ డివిజన్‌లోని బీరప్ప గడ్డ లో శనివారం రాత్రి ఇష్రాత్ ఖాన్ ఆధ్వర్యంలో గ్యార్మీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు పరమేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆకిటి ఆగం రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, అఫ్జల్, అన్వర్, ఆసిఫ్, మోసిన్, ఫహీమ్, జగదీష్, బాలచందర్,పాల్గొన్నారు

## త్రిశక్తి క్షేత్రంలో 12వ పుష్కార వార్షిక కుంభాభిషేకం.

**పెన్ పవర్, ఫిబ్రవరి, 1**

శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రం 12 వ పుష్కర వార్షిక కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా చివరిరోజు ఆదివారం మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, కుంభాభిషేకం, భక్తులకు కుంభజల సంప్రోక్షణ, పౌర్ణమీ ప్రయుక్త విశేష కళ్యాణోత్సవం, మహదాశీర్వచనం, ధ్వజారోహణం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అమ్మవార్లకు హారతి అనంతరం దేవాలయ నిర్వహకులు భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు.



# జోగి రమేష్ ఇంటికి టీడీపీ శ్రేణుల నిప్పు.. వ్యాఖ్యలకు నిరసనగా




**హైదరాబాద్  పెన్ పవర్:** ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ లకు వ్యతిరేకంగా జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన ఇంటిని టీడీపీ నేతలు ముట్టడించారు. ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ ఇంటి వద్దకు దూసుకెళ్లిన టీడీపీ శ్రేణులు ఇంటికి నిప్పంటించారు. జోగి రమేష్ ఆ సమయంలో ఇంట్లో లేరు. ఆయన తండ్రితో పాటు భార్య మాత్రమే ఉన్నారని చెబుతున్నారు. చంద్రబాబు లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఈ దాడి చేశారు. జోగి రమేష్ వెంటనే క్షమాపణ చెప్పాలంటూ వారు పెద్దయెత్తున నినాదాలు చేస్తున్నారు.

**బహిరంగ క్షమాపణ చెప్పాలని...**

జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు తమ నాయకులను కించ పర్చే విధంగా ఉన్నాయని, వెంటనే క్షమాపణలు చెప్పకుంటే తాము ఇంటి నుంచి బయటకు రానివ్వబోమని హెచ్చరించారు. మరొకవైపు జోగి రమేష్ ఇంటి వద్ద వైసీపీ నేతలు, కార్యకర్తలు మోహరించారు. ఇబ్రహీంపట్నంలోని తన నివాసంలో లేని జోగి రమేష్ వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అయినా సరే టీడీపీ శ్రేణులు ఆగ్రహావేశాలతో జోగి రమేష్ ఇంటికి నిప్పంటించడంతో వెంటనే మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే జోగి రమేష్ వెంటనే బయటకు వచ్చి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

ూశ్రీంశీ =ముం – కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులపై చంద్రబాబు ఏమన్నారంటే?

దాడులకు భయపడబోం...

అయితే దీనిపై జోగి రమేష్ స్పందించారు. లోకేశ్.. పిల్ల చేష్టలుమానుకో.. చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. లోకేశ్ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో.. మా ఇంటికి లోకేశ్ ఇల్లు అంతే దూరమని గుర్తుంచుకోవాలని అన్నారు. అయితే జోగి రమేష్ ప్రస్తుతం తరిపతిలో ఉన్నారని తెలుస్తోంది. తాను ఏం మాట్లాడానని తన ఇంటిపై లోకేశ్ దాడికి పంపావని ప్రశ్నించారు. దాడులకు భయపడే ప్రసక్తి లేదని జోగి రమేష్ అన్నారు. మాపై దాడులు చేస్తూ లోకేశ్ రాక్షాసానందం పొందుతున్నారని జోగి రమేష్ అన్నారు. దాడులు జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తుండటమేంటని జోగి రమేష్ ప్రశ్నించారు.

# ఫారెక్స్ ట్రేడింగ్ యాప్ మోసం: హైదరాబాద్ వ్యాపారికి రూ.1.52 కోట్ల నష్టం




**హైదరాబాద్  పెన్ పవర్:** సోషల్ మీడియా, మొబైల్ ట్రేడింగ్ యాప్‌లను వాడుకుని ఫారెక్స్ ట్రేడింగ్ మోసంలో హైదరాబాద్‌కు చెందిన 57 ఏళ్ల వ్యాపారి రూ. 1.52 కోట్లకు పైగా కోల్పోయినట్లు ఫిర్యాదు చేశారు.

ఎల్‌బీ నగర్‌లోని ఫస్ట్ క్లాస్‌కమ్‌వీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జనవరి 30, 2026న అందిన ఫిర్యాదు ప్రకారం, సంజయ్ కుమార్ ఝా అనే వ్యాపారిని 2025 మేలో ఫేస్‌బుక్ ద్వారా ఖుషీ శర్మగా పరిచయం చేసుకున్న ఓ మహిళ సంప్రదించిందని పేర్కొన్నారు.మే 5, 2025న పలుమార్లు ఫ్రెండ్ రిక్వెస్టులు పంపిన ఆమెను తర్వాత అంగీకరించినట్లు సంజయ్ కుమార్ ఝా తెలిపారు. బొకారో స్టీల్ సిటీతో సంబంధం, రాణి సతి గ్రూప్ అనుబంధం ఉన్నట్టు ఆమె ప్రొఫైల్‌లో చూపడంతో నమ్మకం ఏర్పడిందని, ఫేస్‌బుక్ మెసెంజర్‌లో చాటింగ్ ప్రారంభమైందని చెప్పారు.

**యాప్‌లో నకిలీ లాభాల ప్రదర్శన**

'దుపోయిన్ మార్కెట్ యాప్'లో తన ఇన్విటేషన్ కోడ్‌తో చేరాలని ఆమె సూచించిందని, లావాదేవీలన్నీ తానే చూసుకుంటానని చెప్పిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తర్వాత వాట్సాప్ ద్వారా యాప్ లింక్ పంపి, ఫారెక్స్ ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తాయని ప్రలోభ పెట్టిందని తెలిపారు.మొదటిగా రూ. 43,500 (500 యూఎస్‌డీటీ) పెట్టుబడి పెట్టినట్లు, యాప్ వాలెట్‌లో నకిలీ లాభాలు చూపడంతో నమ్మకం పెరిగిందని చెప్పారు. ఆ తర్వాత సూచనల మేరకు మరిన్ని మొత్తాలు చెల్లించగా, యాప్‌లో మొత్తం పెట్టుబడి విలువ రూ. 2,15,62,425 (2,26,972 యూఎస్‌డీటీ)గా కనిపించినట్లు తెలిపారు.

**విత్‌డ్రా ప్రయత్నానికి అడ్డంకులు**

డబ్బు తీసుకునే ప్రయత్నం చేసినప్పుడు 'వీఐపీ యాక్సెస్ ఫీజు' పేరుతో రూ. 65 లక్షలు, 'గ్యారంటీ ఫీజు' అంటూ మరో రూ. 41 లక్షలు చెల్లించాలని కోరినట్లు ఫిర్యాదులో ఉంది. ఆదాయపన్ను, యాంటీ మనీ లాండరింగ్ నిబంధనలు, ప్లాట్‌ఫామ్ వినియోగ ఛార్జీల పేర్లతో మరిన్ని డబ్బులు డిమాండ్ చేసినట్లు చెప్పారు. అన్ని చెల్లింపులు చేసినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, మరింత డబ్బు ఇవ్వనని చెప్పిన తర్వాత దుర్భాషలు, బెదిరింపులు వచ్చాయని, చివరకు అన్ని కమ్యూనికేషన్‌లు బ్లాక్ చేసినట్లు సంజయ్ కుమార్ ఝా తెలిపారు.మొత్తం 46 లావాదేవీల ద్వారా రూ. 1,52,67,778 పెట్టుబడి పెట్టినట్లు, ఎలాంటి లాభాలు లేదా రిటర్న్స్ అందలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మూంగ్ దాల్ ఇడ్లీ... అదిరిపోయే టేస్ట్ తో సూపర్ బ్రేక్ ఫాస్ట్

**హైదరాబాద్  పెన్ పవర్:** ఈ రోజుల్లో జనాలు ప్రతి విషయంలో కూడా లేటెస్ట్ స్టైల్ కోసం పాకులాడుతున్నారు. అది తిండైనా.. బట్టైనా సరే.. ఎక్కడైనా కొత్త రకమైన ఫుడ్ లభిస్తుందంటే చాలు.. జనాలు అక్కడ వాలిపోతున్నారు. అయితే అది లేటెస్ట్‌గా హెల్దీ ఉంటే .. మరి ఆ ఫుడ్ క్రేజ్ అంతా ఇంతా కాదు. ఇప్పుడు అలాంటి బ్రేక్ ఫాస్ట్ మూంగ్ దాల్ ఇడ్లీని ఇంట్లోనే అదిరిపోయే టేస్ట్ తో ఎలా తయారు చేయాలి.. ఏఏ పదార్థాలు కావాలి.. మొదలగు విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం. . . !

**ఇడ్లీ తయారీకి కావాల్సినవి**

పెసరపప్పు: ఒక కప్పు
పెరుగు: పావు కప్పు
అల్లం: చిన్న ముక్క
పచ్చిమిర్చి: రెండు
కరివేపాకు, కొత్తిమీర: కొంచెం
క్యారెట్స్ తరుగు: ముప్పావు కప్పు
ఇంగువ, ఆవాలు
పసుపు, బేకింగ్ సోడా: ఒక్కోటి చిటికెడు
ఉప్పు, నూనె, నీళ్లు: సరిపడా

మూంగ్ దాల్ ఇడ్లీ తయారీ విధానం

ఇడ్లీ పిండి ˊయారీ కోసం నానబెట్టిన పెసరపప్పు, పచ్చిమిర్చి, పెరుగు, కరివేపాకు, ఉప్పు వేసి నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఒక గిన్నెలో పెసరపప్పు మిశ్రమాన్ని వేసి కాసేపు పక్కన ఉంచాలి.

పాన్‌లో నూనె వేడి చేసి ఇంగువ, ఆవాలు, పసుపు వేయాలి. ఆ తాలింపును పిండిలో వేసి కలపాలి. క్యారెట్ తరుగు, కొత్తిమీర,బేకింగ్ సోడా కూడా వేసి కలపాలి. ఇడ్లీ ప్లేట్‌కు నూనె రాసి పిండి వేసి పాత్రలో పెట్టి మూతపెట్టాలి. దాదాపు పావుగంటసేపు ఉడికిస్తే సరి. ఇక అంతే అదిరిపోయే టేస్ట్‌తో మూంగ్ దాల్ ఇడ్లీ బ్రేక్ ఫాస్ట్ రడీ..! దీనిని పల్లీ చట్నీ.. టమాటా చట్నీ.. అల్లం చట్నీతో తింటారు. ఏమీ లేకుండా కూడా తినవచ్చు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# హైదరాబాద్ వ్యక్తి రూ.58.22 లక్షల మోసం నకిలీ 'బ్లాక్ ట్రేడింగ్' పెట్టుబడి పేరుతో సైబర్ మోసం



**హైదరాబాద్  పెన్ పవర్:** నకిలీ 'బ్లాక్ ట్రేడింగ్', ఐపీవో పెట్టుబడుల పేరుతో మోసగాళ్లు రూ. 58.22 లక్షలు కాజేసిన ఘటనలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న 45 ఏళ్ల గందం అనిల్ కుమార్ సైబర్ క్రైమ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పేరున్న స్టాక్ బ్రోకింగ్ సంస్థ ప్రతినిధులమని చెప్పుకుని మోసానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.ఫిర్యాదు వివరాల ప్రకారంౘ 2025 డిసెంబర్ 31 నుంచి 'ఈషానా యాదవ్' అని పరిచయం చేసుకున్న ఓ మహిళతో పాటు మరికొందరు '5పైసా ఫైనాన్షియల్ థాట్స్' సంస్థకు చెందినవాళ్లమని చెప్పుతూ ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు పంపారు. బ్లాక్ ట్రేడింగ్ ద్వారా ఖచ్చితమైన అధిక లాభాలు వస్తాయని చెప్పి 'ళ121 5పైసా ఫైనాన్షియల్ థాట్స్' పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లోకి చేర్చారు. ఆ గ్రూప్‌లో వంద మందికి పైగా సభ్యులు ఉన్నట్టు అనిల్ కుమార్ తెలిపారు.

గ్రూప్‌లో తామే నిపుణులమని చెప్పుకున్న సభ్యులు, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ అనురాగ్ ఠాకూర్, సీఈవో గౌరవ్ సెత్‌గా చెప్పుకున్న వ్యక్తులు నకిలీ ట్రేడింగ్ డ్యాష్‌బోర్డులు, లాభాల స్క్రీన్‌షాట్లు చూపించారని చెప్పారు. వాటిని నమ్మిన అనిల్ కుమార్ తన పొదుపులు, కుటుంబ సభ్యుల నుంచి అప్పుగా తీసుకున్న డబ్బుతో కలిపి మొత్తం రూ. 58,22,175 పెట్టుబడి పెట్టారు.మోసగాళ్లు ఇచ్చిన వివరాల ప్రకారం వివిధ రాష్ట్రాల్లోని పలు బ్యాంక్ ఖాతాలు, యూపీఐ ఐడీలకు ఈ మొత్తాన్ని విడతలుగా బదిలీ చేసినట్టు ఆయన తెలిపారు. మొదట్లో రూ. 500, రూ. 22,275, రూ. 40 వేల చొప్పున చిన్న మొత్తాలు ఎస్‌బీఐ ఖాతాలోకి వచ్చాయని, ఆ తర్వాత పెద్ద మొత్తాల విత్‌డ్రాయల్‌లను అడ్డుకున్నారని చెప్పారు.యాప్‌లో తన ఖాతాలో రూ. 1.90 కోట్ల బ్యాలెన్స్ చూపించారని, అందులో నుంచి రూ. 81 లక్షలు తీసుకోవాలని ప్రయత్నించగా తిరస్కరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. లాభాలపై 20 శాతం కమిషన్ లేదా బ్రోకరేజ్ పేరుతో ముందుగా రూ. 38.18 లక్షలు చెల్లించాలని, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెంట్ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేసినట్టు చెప్పారు. యాప్‌లో చూపిన బ్యాలెన్స్ నుంచే ఆ మొత్తాన్ని కట్ చేయాలని కోరినా, కొత్తగా చెల్లించాల్సిందేనని ఒత్తిడి చేసినట్టు ఆరోపించారు. సెబీ రిజిస్టర్డ్ బ్రోకర్‌లా నటించారని, నిజమైన పెట్టుబడి వేదికలు లాభాల తర్వాత వేరుగా కమిషన్ అడగవని అనిల్ కుమార్ తెలిపారు. 5paisa`pro.comµ యాప్ పేరు, లావాదేవీల వివరాలు, మొబైల్ నంబర్లు,

ఖాతా సమాచారం అన్నీ పోలీసులకు అందించారు. సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, దేశవ్యాప్తంగా ఉపయోగించిన ఖాతాల నెట్‌వర్క్‌పై దర్యాప్తు ప్రారంభించారు. ఎన్సీఆర్‌పీ అంగీకార సంఖ్య జారీ చేసినట్టు పోలీసులు తెలిపారు.

# తెలంగాణ భవన్ వద్ద టెన్షన్




**హైదరాబాద్  పెన్ పవర్:** హైదరాబాద్ లోని నందినగర్ లో కేసీఆర్ ను గత మూడు గంటలుగా విచారిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమయిన విచారణ ఇంకా కొనసాగుతుంది. మధ్యాహ్నం మూడు గంటలకు సిట్ అధికారులు తమ విచారణను ప్రారంభించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ చేపట్టిన విచారణలో పెద్దాయన చెప్పడం వల్లనే తాము చేశామని చెప్పడంతో ఎవరా పెద్దాయన అనే కోణంలో దర్యాప్తు సాగుతుంది. కేసీఆర్ ఇంట్లోని రెండో ఫ్లోర్ లోని గదిలో సిట్ విచారణ కొనసాగుతుంది. విచారణ సమయంలో కేసీఆర్ ఒక్కరిని మాత్రమే అనుమతిచ్చారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసులో...**


అయితే న్యాయసలహా అందించేందుకు మాత్రం న్యాయవాది రామచంద్రరావును మాత్రం విచారణలో ఉండేందుకు అనుమతించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే అనేక మంది మాజీ ఉన్నతాధికారులు, నేతలను ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ తో పాటు మాజీ ఎంపీ సంతోష్ కుమార్ లను కూడా విచారించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ విచారణతో ముగిసే అవకాశముంది. అందువల్లనే దాదాపు మూడున్నర గంటల నుంచి కేసీఆర్ ను ప్రశ్నిస్తున్నారు. ఆయన ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతున్నారని అంటున్నారు.

**తెలంగాణ భవన్ వద్ద...**

మరొకవైపు కేసీఆర్ ను ఈ వయసులో ఇన్ని గంటల పాటు విచారిస్తారా? అంటూ తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. నందినగర్ నివాసానికి వెళ్లేందుకు సిద్ధమయ్యాయి. అయితే అక్కడ పోలీసులు అడ్డుకున్నారు. రాజకీయ కక్షతోనే కేసీఆర్ ను వేధిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనలకు తెలియజేస్తున్నారు. అయితే ఈ సందర్భంగా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

# కామారెడ్డిలో కుక్క కాటుకు రెండేళ్ల చిన్నారి బలి... మూడో డోస్ ఇంజక్షన్ తీసుకుంటుంటే..

**హైదరాబాద్  పెన్ పవర్:** కామారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.. కుక్క కాటుకు రెండేళ్ల చిన్నారి బలయ్యింది. ఇటీవల కుక్క కాటుకు గురైన చిన్నారి ఆదివారం ( ఫిబ్రవరి 1 ) ఆసుపత్రిలో మూడో డోస్ ఇంజక్షన్ తీసుకుంటుండగా.. మృతి చెందటం కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కామారెడ్డి పరిధిలోని అయ్యప్ప నగర్ కు చెందిన క్రితార శ్రీ అనే రెండేళ్ల చిన్నారి కుక్క కాటుతో మృతి చెందింది. జనవరి 25న చిన్నారిని పిచ్చి కుక్క కరువగా.. ఇవాళ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడో డోస్ ఇంజక్షన్ తీసుకుంటుండగా.. చిన్నారి మృతి చెందింది. ఈ క్రమంలో వైద్యుల నిర్లక్ష్యం వల్లే చిన్నారి మృతి చెందిందని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు కుటుంబసభ్యులు. దీంతో ఆసుపత్రి దగ్గర ఉద్రిక్తత నెలకొంది. ఆసుపత్రిలో ఫర్నీచర్ ధ్వంసం చేశారు బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు.దీంతో ఆసుపత్రి దగ్గర భారీగా మోహరించారు పోలీసులు



# ఎప్ స్టీన్ ఫైల్స్ : కొడుకు కోసం 'ఇజ్రాయెల్ చేతిలో ట్రంప్ కాంప్రమైజ్ ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ ట్రంప్ వ్యాపార సామ్రాజ్యంపైనే కాకుండా ఆయన అధ్యక్ష పాలనలోనూ అత్యధిక ప్రభావం చూపారని ఈ నివేదికలు చెబుతున్నాయి.

అమెరికా రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్న 'జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్' వ్యవహారం ఇప్పుడు భారతీయ వార్తా మాధ్యమాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన అల్లుడు జారెడ్ కుష్నర్‌లకు సంబంధించి ఎఫ్‌బీఐ నివేదికలో వెల్లడైన అంశాలు సంచలనం రేపుతున్నాయి.అమెరికా న్యాయ శాఖ (డీఓజే) ఇటీవల విడుదల చేసిన 30 లక్షలకు పైగా పేజీల పత్రాలు.. వేల సంఖ్యలో వీడియోలు.. లక్షలాది ఫోటోలలో డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. ఈ పత్రాల ప్రకారం ట్రంప్, ఆయన సన్నిహితులపై ఎఫ్‌బీఐ నివేదికల్లో కొన్ని తీవ్రమైన అంశాలను ప్రస్తావించారు.

**ఇజ్రాయెల్ చేతిలో ట్రంప్ కాంప్రమైజ్: ఎఫ్‌బీఐ**

**నివేదికలో ఏముంది?**

ఎఫ్‌బీఐ రూపొందించిన ఒక నివేదికలో "నమ్మదగిన వ్యక్తి సీక్రెట్ ఏజెంట్ ఇచ్చిన సమాచారం ఆధారంగా డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ చేతిలో "కాంప్రమైజ్" అయ్యి ప్రలోభాలకు లేదా ఒత్తిళ్లకు లోనయ్యారని అయ్యారని ఆరోపించారు. ట్రంప్ తీసుకున్న కొన్ని నిర్ణయాల వెనుక విదేశీ శక్తుల ప్రభావం ఉందనే కోణంలో ఈ ఆరోపణలు ఉన్నాయి.

**జారెడ్ కుష్నర్ ప్రభావం.. ఆర్థిక లావాదేవీలు**

ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ ట్రంప్ వ్యాపార సామ్రాజ్యంపైనే కాకుండా ఆయన అధ్యక్ష పాలనలోనూ అత్యధిక ప్రభావం చూపారని ఈ నివేదికలు చెబుతున్నాయి. కుష్నర్ రష్యాకు చెందిన పెట్టుబడుల విషయంలో పెద్ద ఎత్తున లావాదేవీలు జరిపారని, కొన్ని ప్రయోజనాలను వెల్లడించలేదని ఆరోపణలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ 'కేదర్'లో కుష్నర్ వాటాలపై కూడా అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆర్థిక నేరాల్లో దోషిగా తేలిన కుష్నర్ తండ్రికి ట్రంప్ తన అధ్యక్ష హోదాలో క్షమాభిక్ష ప్రసాదించిన విషయాన్ని కూడా ఈ ఫైల్స్ గుర్తు చేస్తున్నాయి.

**ట్రంప్ రియల్ ఎస్టేట్ డీల్స్.. 'రెడ్ ఫ్లాగ్స్'**

బేవర్లీ హిల్స్‌లో ట్రంప్‌కు సంబంధించిన ఒక ఆస్తి లావాదేవీపై ఎఫ్‌బీఐ దృష్టి సారించింది. దాదాపు 41 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన ఒక భవనాన్ని కేవలం కొద్ది కాలంలోనే విదేశీ సంబంధాలున్న ఒక షెల్ కంపెనీకి 95 మిలియన్ డాలర్లకు విక్రయించడంపై అధికారులు "రెడ్ ఫ్లాగ్స్" అనుమానాస్పద గుర్తులు ఉన్నాయని పేర్కొన్నారు.

**అలన్ డెర్షోవిట్జ్.. మొసాద్ లింకులు**

ఎప్స్టీన్ తరపు న్యాయవాది అలన్ డెర్షోవిట్జ్‌ను ఇజ్రాయెల్ గూఢచారి సంస్థ మొసాద్ ప్రభావితం చేసిందని, ఆయన తన ప్రతిష్ఠను ఉపయోగించి రాజకీయంగా బలమైన వ్యక్తులను ప్రభావితం చేసేవారని సీహెచ్ఎస్ ఆరోపించింది. ఎప్స్టీన్ కూడా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శక్తివంతమైన రాజకీయ వర్గాలను ప్రభావితం చేయడానికి ఒత్తిడి సాధనం గా ఉపయోగపడ్డాడని నివేదిక పేర్కొంది.

**న్యాయ శాఖ.. ట్రంప్ స్పందన**

ఈ పత్రాల్లో ఉన్నవన్నీ నిజాలు కావని కొన్ని అవాస్తవ ఆరోపణలు కూడా ఉండవచ్చని అమెరికా న్యాయ శాఖ స్పష్టం చేసింది. ముఖ్యంగా 2020 ఎన్నికలకు ముందు ట్రంప్‌కు వ్యతిరేకంగా వచ్చిన కొన్ని ఫిర్యాదులు కూడా ఈ పత్రాల్లో ఉన్నాయి. ట్రంప్ దీనిపై వివరణ ఇచ్చాడు. 1990ల కాలంలో ఎప్స్టీన్‌తో సామాజికంగా పరిచయం ఉన్నప్పటికీ ఆయన నేరాల గురించి తనకు తెలియదని.. ఎప్పుడో ఆయనతో సంబంధాలు తెంచుకున్నానని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు ట్రంప్‌పై ఎటువంటి అధికారిక నేరారోపణలు నమోదు కాలేదు. ఈ తాజా వెల్లడితో అమెరికా ఎన్నికల ముంగిట రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది. ఎప్స్టీన్ కేసులో ఇంకా ఎందరో ప్రముఖుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# హైదరాబాద్ కు, ఎన్నారైలకు గుడ్ న్యూస్ చెప్పిన నిర్మలమ్మ!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ క్రమంలో ఇది పెట్టుబడి పరిమితులను నిర్దేశిస్తుంది. ఇందులో భాగంగా... సాధారణంగా వ్యక్తికి 5%, కంపెనీకి 10% అన్ని లావాదేవీల నియంత్రణ నియమాలను పాటిస్తున్నాయని నిర్ధారిస్తుంది.

2026–27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను నేడు (ఫిబ్రవరి 1 – 2026) కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఈ మేరకు ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్ ను లోక్ సభకు సమర్పించారు. ఈ సందర్భంగా రికార్డ్ స్థాయిలో వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మాలా సీతారామన్.. తన ప్రసంగంలో పలు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు ఎన్నారైలకు పలు శుభవార్తలు చెప్పారు.అవును... తాజా బడ్జెట్ లో ఎన్నారైలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్ న్యూస్ చెప్పారు. ఇందులో భాగంగా.. విదేశాల్లో ఉంటున్న భారతీయులు ఇప్పుడు పోర్ట్ ఫోలియో ఇన్వెస్ట్ మెంట్ స్కీమ్ (పీ.ఐ.ఎస్) ద్వారా భారతీయ స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టవచ్చని తెలిపారు. ఈ పోర్ట్ ఫోలియో ఇన్వెస్ట్ మెంట్ స్కీమ్.. ప్రవాస భారతీయులు, విదేశీ పెట్టుబడిదారులు ఆర్బీఐ ఆమోదించిన ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ ద్వారా భారతీయ స్టాక్ లను కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి అనుమతిస్తుంది! ఈ క్రమంలో ఇది పెట్టుబడి పరిమితులను నిర్దేశిస్తుంది. ఇందులో భాగంగా... సాధారణంగా వ్యక్తికి 5%, కంపెనీకి 10% అన్ని లావాదేవీల నియంత్రణ నియమాలను పాటిస్తున్నాయని నిర్ధారిస్తుంది.



కాగా... కరెన్సీ బలహీనత, పన్ను అనంతర రాబడి తగ్గడంతో పాటు.. విదేశాల్లో సురక్షితమైన రాబడి కారణంగా విదేశీ పెట్టుబడిదారులు 2025లో రూ.19 బిలియన్లు ఉపసంహరించుకున్నారని ఘణాంకాలు చెబుతున్నాయి! ఈ నేపథ్యంలో.. ఆర్థిక మంత్రి నుంచి ఈ కీలక ప్రకటన వెలువడింది. ఈ తాజా నిర్ణయం ప్రకారం... భారతదేశం వెలుపల నివసించే వ్యక్తుల (పీ.ఆర్.ఓ.ఐ)వ్యక్తిగత పెట్టుబడి పరిమితిని 5 నుంచి 10శాతానికి పెంచాలని.. అన్ని వ్యక్తిగత పీ.ఆర్.ఓ.ఐ.లకు మొత్తం పెట్టుబడి పరిమితి ప్రస్తుతం ఉన్న 10% నుంచి 24%కి పెంచాలని ప్రతిపాదించబడింది. దీంతో.. ఈ సంస్కరణ.. అటు పెట్టుబడిదారులకు, ఇటు కంపెనీలకు ప్రయోజనం చేకూరుస్తుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**హైదరాబాద్ కు 'హైస్పీడ్' గుడ్ న్యూస్!:**

ఇదే సమయంలో ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లకు సంబంధించిన కీలక ప్రకటన వార్షిక బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేశారు. ఇందులో భాగంగా... పూణె – హైదరాబాద్.. హైదరాబాద్ – బెంగలూరు.. హైదరాబాద్ – చెన్నై తో పాటు ముంబై – పూణె.. ఢిల్లీ – వారణాసి.. వారణాసి – సిలిగుడి.. చెన్నై – బెంగళూరు మధ్య కారిడార్లను ప్రకటించారు. ఇదే సమయంలో.. మౌలిక సదుపాయాల కల్పనకు గత ఏడాది రూ.11.2 లక్షల కోట్లు కేటాయించగా.. తాజా బడ్జెట్ లో రూ.12.2 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

# క్యాన్సర్ కారణంగా తల్లి, సోదరిని కోల్పోయా...మంత్రి ఆవేదన



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రాణాంతకమైన వ్యాధిగా క్యాన్సర్ ని చెబుతారు. దీనికి నివారణ ముఖ్యం. ముందస్తుగా మేలుకుంటే వ్యాధి ముదరకుండా అడ్డుకట్ట వేయవచ్చు. అందుకే క్యాన్సర్ కట్టడికి పకడ్బందీ ప్రణాళికని కూటమి ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే బాధితుల గుర్తింపుని చేపడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సని మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

**భావోద్వేగమైన మంత్రి :**

ఇదిలా ఉంటే విశాఖ జరిగిన వాక్ థాన్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ భావోద్వేగ ప్రసంగం చేశారు. అది అందరినీ కదిలించింది. ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ కారణంగా తన తల్లిని సోదరిని కోల్పోయాను అన్నారు. అలా క్యాన్సర్ ప్రభావం తనను తీవ్రంగా కలచివేసింది అని చెప్పారు. అందుకే ఈ పరిస్థితులను అన్నీ చూసిన తాను వైద్య శాఖకు మంత్రి కాగానే పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే తొలి సంతకాన్ని క్యాన్సర్ స్క్రీనింగ్ ఫైలుపై పెట్టానని గుర్తు చేశారు. అంతే కాకుండా ఏపీలో క్యాన్సర్ కేసులు తగ్గించేందుకు నాణ్యత కలిగిన వైద్యాన్ని అందుబాటులోనికి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా ప్రజలలో అవగాహన తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలను శాఖాపరంగా తీసుకుంటున్నట్లుగా మంత్రి వివరించారు.

**తొలి దశలో గుర్తిస్తే :**

ఇదిలా ఉంటే తొలిదశలోనే గుర్తిస్తే క్యాన్సర్ బారి నుంచి బయటపడవచ్చునని మంత్రి చెప్పారు. అందుకే రాష్ట్రంలో ఎన్సీడీ–04 నాన్–కమ్యూనికబుల్ డీసీజ్ కింద రాష్ట్ర వ్యాప్తంగా ఓరల్ బ్రెస్ట్ సర్వైకల్ లక్షణాలతో ఉన్న వారిని ఉచిత పరీక్షల ద్వారా గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఇదిలా ఉంటే ఆయన ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు. ఏపీలో చూస్తే క్యాన్సర్ కేసుల పెరుగుదల జాతీయ సగటు కేసుల నమోదుతో పోల్చితే ఎక్కువగా ఉందని మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు 2020 నాటికి 25,487 కేసులు ఉండగా 2025 నాటికి 35,546కు కేసులు అయ్యాయని ఇది 39.5 శాతంగా ఉందని అన్నారు. అదే సమయంలో జాతీయ స్థాయిలో 12.8 శాతం మాత్రమే కేసులు పెరుగుతున్నాయని గణాంకాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా 18 శాతం మంది ప్రతి ఏటా క్యాన్సర్ కారణంగా మరణిస్తున్నారని మంత్రి చెబుతూ అందులో భారత్ మూడవ స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. అందుకే ఈ కేసులను తగ్గించేందుకు ఓరల్, బ్రెస్టు, సర్వైకల్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలను మొదలు పెట్టామని వివరించారు.

**సంకోచం వద్దు అంటూ :**

ఏపీలో ఇప్పటివరకు ఓరల్ టెస్టును ఒక కోటీ 39 లక్షల 7 వేల 523 మందికి ఉచితంగా పరీక్షలు చేశామని, ఇందులో అవసరమని గుర్తించిన లక్షల 41 వేల 179 మందికి దశల వారీగా పరీక్షలు జరుపుతున్నామని చెప్పారు. ఇక ఇందులో ఇప్పటి వరకూ చూస్తే 98 కేసులు నిర్ధారణ అయినట్లు మంత్రి చెప్పారు. ఇక బ్రెస్ట్ పరీక్షను 73 లక్షల 78 వేల 836 మంది మహిళలకు చేయగా తదుపరి పరీక్షలు అవసరమని గుర్తించిన ఒక లక్ష 65వేల 22 మందికి మళ్ళీ పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. అందులో ఇప్పటివరకూ 104 కేసులు బయటపడ్డాయని మంత్రి చెప్పారు. క్యాన్సర్ పరీక్షల కోసం ఇళ్లకు వచ్చే సిబ్బందికి సహకరించి పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కోరారు. సంకోచించకుండా పరీక్షలు చేయించుకోవాలని ఏమరుపాటుగా ఉండొద్దని అదే విధంగా ఆందోళన చెందనక్కర్లేదని సూచించారు.

**గుడ్ మార్నింగ్ వైజాగ్–గుడ్ బై క్యాన్సర్ :**

విశాఖలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన వాక్ థాన్ కార్యక్రమానికి హాజరైన వేలాది మంది ప్రజల చేత మంత్రి సత్యకుమార్ గుడ్ మార్నింగ్ వైజాగ్–గుడ్ బై క్యాన్సర్ అంటూ నినాదాలు చేయించారు. ప్రతీ ఒక్కరూ ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండడమే కాకుండా ఇతరులకు కూడా తెలియచేయాలని దాని వల్ల వ్యాధిగ్రస్తుల సంఖ్యను గణనీయంగా తగ్గించగలమని చెప్పారు.

**రాష్ట్రంలోనే తొలి పెయిన్ క్లినిక్ :**

ఇదిలా ఉంటే రాష్ట్రంలోనే తొలి పెయిన్ క్లినిక్ విశాఖలోని కేజీహెచ్ లో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. దీర్ఘకాలిక క్యాన్సర్ సంబంధిత నొప్పులతో బాధపడుతున్న రోగులకు పెయిన్ క్లినిక్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాబోయే రోజులలో కీమోథెరపీ, రేడియోథెరపీ, పెయిన్ మేనేజ్‌మెంట్ అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి క్యాన్సర్ వైద్య సేవలను రాష్ట్రంలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేస్తూ, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేయడం విశేషం.

# అమెరికాలో వైద్యం.. సామాన్యుడికి అందని 'ఖరీదైన' ద్రాక్ష!



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా కల అంటే ఒకప్పుడు సుఖమయ జీవనం, ఆర్థిక భద్రత. కానీ నేడు ఆ కల సామాన్యుడికి చేదు నిజంగా మారుతోంది. పెరిగిన అద్దెలు, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరల కంటే కూడా సగటు అమెరికన్ కుటుంబానికి ఇప్పుడు హెల్త్‌కేర్ బిల్లులే కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

**సబ్సిడీల తొలగింపు: ఒక ఆర్థిక పిడుగు**

అఫోర్డబుల్ కేర్ యాక్ట్ (ఏసీఏ) కింద లభించిన అదనపు సబ్సిడీలు జనవరి 1తో ముగియడం అమెరికా ఆరోగ్య రంగంలో ఒక నిశ్శబ్ద విస్ఫోటనాన్ని సృష్టించింది. గత కొన్నేళ్లుగా మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలకు రక్షణ కవచంగా ఉన్న ఈ ట్యాక్స్ క్రెడిట్లు కనుమరుగు కావడంతో ఇన్సూరెన్స్ ప్రీమియాలు ఒక్కసారిగా భారమయ్యాయి. సర్వేలు చెబుతున్నట్లుగా 73 లక్షల మంది బీమా కవరేజ్ కోల్పోయే ప్రమాదం ఉందంటే అది కేవలం ఒక గణాంకం కాదు.. లక్షలాది మంది ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పు.

**రోగం కంటే ఖర్చే భయంకరమా?**

వైద్యం అనేది ప్రాథమిక హక్కుగా ఉండాలి. కానీ అమెరికాలో అది అత్యంత ఖరీదైన 'లగ్జరీ'గా మారుతోంది. ఖర్చుకు భయపడి డాక్టర్‌ను సంప్రదించకపోవడం.. మందులు మానేయడం వంటి చర్యలు ప్రజారోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. చిన్నప్పుడే నయం చేయాల్సిన సమస్యను ఆర్థిక భారంతో వాయిదా వేస్తే భవిష్యత్తులో అది ప్రాణాంతక వ్యాధిగా మారి దేశం మీద మరింత ఆర్థిక భారాన్ని మోపుతుంది.

**విధానపరమైన మార్పు అత్యవసరం**

కేవలం సబ్సిడీలు పెంచడం మాత్రమే దీనికి శాశ్వత పరిష్కారం కాదు. ఔషధాల ధరలను నియంత్రించడం, ఇన్సూరెన్స్ కంపెనీల గుత్తాధిపత్యాన్ని తగ్గించడం.. పారదర్శకమైన వైద్య ఖర్చుల విధానాన్ని తీసుకురావాల్సిన బాధ్యత పాలకుల మీద ఉంది. 2026 నాటికి పరిస్థితి మరింత దిగజారుతుందన్న నిపుణుల హెచ్చరికలను గమనిస్తే తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టకుంటే అమెరికా ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. ఆర్థిక బలం ఉన్న దేశం కంటే ఆరోగ్యవంతమైన పౌరులు ఉన్న దేశమే నిజమైన సంపన్న దేశం. తన పౌరులకు కనీస వైద్యం కూడా అందించలేని స్థితిలోకి అమెరికా వెళ్లకుండా ఉండాలంటే హెల్త్‌కేర్‌ను కేవలం ఒక వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలి.

# 40% జీఎస్టీ.. ఏ సిగరెట్ రేటులో ఎంత పెరుగుదలంటే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్ లో పొగాకు ఉత్పత్తులు వాడేవారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. ఇందులో భాగంగా సుమారు 27.5 కోట్లకు పైగా వినియోగదారులు ఉన్నట్లు చెబుతారు. దీంతో.. ప్రపంచవ్యాప్తంగా భారత్ లో పొగాకు పరిశ్రమ అతిపెద్ద పరిశ్రమలలో ఒకటిగా ఉంది. ఈ సమయంలో గత ఏడాది సెప్టెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఓ ఆసక్తికర నిర్ణయం తీసుకుంది! దీంతో... నేటి నుంచి పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీ 40% అయ్యింది!

అవును... పొగాకు ఉత్పత్తులపై కేంద్రం విధించిన 40% జీఎస్టీ నేటి (ఫిబ్రవరి 1 – 2026) నుంచి అమల్లోకి వచ్చింది. దీనితో పాటు అదనంగా ఎక్సైజ్ డ్యూటీ, జాతీయ విపత్తు కంటిజెంట్ డ్యూటీ (ఎన్.సీ.సీ.డీ) కూడా విధించడంతో సిగరెట్లతో పాటు పాన్ మసాలా, గుట్కా మొదలైన పొగాకు ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగాయి. వాస్తవానికి ఇప్పటికే పొగాకు సంబంధిత ఉత్పత్తుల అమ్మకం ద్వారా చాలా ఆదాయం వస్తుందని అంటారు. ఈ క్రమంలో తాజా నిర్ణయంతో అది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.వాస్తవానికి పొగాకు సంబంధిత ఉత్పత్తులన్నింటిపైనా కనీసం 75% పన్ను భారం విధించాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూ.హెచ్.ఓ) సిఫార్సు ఉండగా.. తాజా సుంకాలు అంతకంటే చాలా తక్కువ కావడం గమనార్హం. ఈ క్రమంలోనే సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై విధించే పన్ను రేటులను భారత ప్రభుత్వం రెగ్యులర్ గా పెంచుతూనే ఉంటుంది! ఇందులో భాగంగానే 2023 బడ్జెట్ లో ఎన్.సీ.సీ.డీ రేటును 16% పైకి సవరించాలని ప్రతిపాదించింది. ఈ క్రమంలో తాజాగా జీఎస్టీ పెంచింది!

ఈ స్థాయిలో పొగాకు ఉత్పత్తులపై పన్నులను పెంచడాన్ని.. వినియోగాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంగా చెబుతున్నారు. ఈ సమయంలో పెరగనున్న ధరలు సిగరెట్ సైజుతో పాటు ఫిల్టర్ చేయబడిందా, లేదా అనేదానిపై ఆధారపడి ఉంటాయి. ఈ క్రమంలో ఎక్సైజ్ సుంకం ఇప్పుడు 1,000 సిగరెట్లకు రూ.2,050 నుంచి రూ.8,500 వరకూ ఉంటుందని చెబుతున్నారు. అయితే.. ఇది ఆయా కేటగిరీలను బట్టి ఆధారపడి ఉంటుంది.65 మి.మీ. వరకూ పొడవున్న ఫిల్టర్ లేని సిగరెట్ల ధర ఒక్కోటీ రూ.2.05 వరకూ.. అదే సైజు ఫిల్టర్ సిగరెట్ ధర రూ.2.10.. 65 – 70 మి.మీ. పొడవుండే మీడియం పొడవు సిగరెట్ ధర ఒక్కో దానికీ సుమారు రూ.3.6 నుంచి రూ.4 వరకూ... 70 – 75 మి.మీ. పొడవుండే ప్రీమియం సిగరెట్ (గోల్డ్ ఫ్లేక్ కింగ్, లైట్ కింగ్, క్లాసిక్, నేవీ కట్ మొదలైనవి!) ధర రూ.5.4 వరకూ పెరగనుంది!

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# నిర్మలమ్మ బడ్జెట్.. మొదలుపెట్టిన కాంగ్రెస్.. ఎస్పీ, మమత నిప్పులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర బడ్జెట్ ను నేడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సుమారు 80 నిమిషాలకు పైగా ప్రసంగించిన ఆర్థిక మంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. ఈ బడ్జెట్ లో రెండు ప్రత్యేకతలు ఉండగా.. అందులో ఒకటి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆదివారం నాడు బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కాగా.. వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టి నిర్మలమ్మ రికార్డ్ సృష్టించారు. ఆ సంగతి అలా ఉంటే.. బడ్జెట్ పై కాంగ్రెస్ నుంచి కామెంట్స్ మొదలైపోయాయి!అవును.. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నేడు లోక్ సభలో 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సమయంలో విపక్ష కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు ఈ బడ్జెట్ పై పెదవి విరుస్తున్నాయి. ఈ సందర్భంగా... నిర్మలా సీతారామన్ ప్రజెంటేషన్ హైప్ కు చాలా తక్కువగా ఉందని.. ఖర్చు ప్రాధాన్యతలపై స్పష్టత కొరవడిందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. మరోవైపు ఈ బడ్జెట్ పూర్తిగా ఉన్నత వర్గాల కోసం రూపొందించినట్లుగా ఉందని సమాజ్ వాదీ పార్టీ తీవ్రస్థాయిలో దుయ్యబట్టింది.ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా స్పందించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్.. పత్రాలను వివరంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. తాజా బడ్జెట్ దాని, దాని చుట్టూ ఏర్పడిన హైప్ కంటే చాలా తక్కువగా ఉందని స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. సుమారు 90 నిమిషాల ప్రసంగం తర్వాత కూడా ప్రధాన పథకాలు, కేటాయింపుల స్పష్టమైన చిత్రాన్ని అందించడంలో 2026-27 బడ్జెట్ విఫలమైందని.. ఇది పూర్తిగా నిరుత్సాహంగా ఉందని తెలిపారు.మరోవైపు... తాజా బడ్జెట్ పై సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ... ప్రభుత్వం తన బడ్జెట్ లను ఉన్నత వర్గాల కోసం రూపొందిస్తుందని ఆరోపిస్తూ... ఆశ లేని ప్రభుత్వం నుండి ఒకరు ఏమి ఆశించగలరని ప్రశ్నించారు. ఇదే క్రమంలో... ఈ బడ్జెట్ కేవలం 5శాతం మంది ప్రజల కోసమే రూపొందించబడిందని విమర్శిస్తూ... ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకుందా అని విలేకరులతో మాట్లాడుతూ సూటిగా ప్రశ్నించారు.ఇదే సమయంలో తాజా కేంద్ర బడ్జెట్ పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. కేంద్రంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇందులో భాగంగా.. ప్రభుత్వం విద్యా రంగానికి ఏమీ చేయలేదని.. పశ్చిమ బెంగాల్ కు కేటాయింపులను కేంద్రం ఉద్దేశపూర్వకంగా విస్మరించిందని.. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిందని ఆరోపించారు. ప్రధానంగా.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతుందని భావిస్తున్నందువల్లే పశ్చిమ బెంగాల్ ను పక్కన పెట్టారని ఆమె ఫైర్ అయ్యారు.

# విచారణకు పిలిస్తేనే వేధింపా.. బీఆర్ఎస్ నయా ట్రెండ్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ కేసులో అయినా.. విచారణ ప్రాథమికం. విచారణ లేకుండా అసలు కేసులు ఉండవు. ఏం జరిగిందో తెలుసుకునేందుకు.. ఏం జరిగిందో తేల్చేందుకు కూడా విచారణే ముఖ్యం. ఈ విషయంలో ఎవరూ ఎవరినీ తప్పుబట్టాల్సిన అవసరం లేదు. అసలు విచారణే తప్పు అన్నట్టుగా ఇప్పుడు రాజకీయాలు మారుతున్నాయి. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని గతంలో ఓటుకు నోటు కేసులో విచారణకు పిలిచినప్పుడు.. టీడీపీ శ్రేణులు ఆందోళనలకు పిలుపునిచ్చాయి. ఈ విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. కానీ, అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ నాయకులు.. దీనిని పెద్ద ఎత్తున తప్పుబట్టారు.--విచారణకు ఎందుకు చేస్తరు? దీనికి కూడా అంత ఉలికిపాటా? తప్పు చేయనప్పుడు.. ఇంత యాగీ చేయుడేంది.-- అంటూ.. సీఎం స్థానంలో ఆనాడు ఉన్న కేసీఆర్ వ్యాఖ్యానించిన మాటలు ఇప్పటికీ యూట్యూబుల్లో ఉన్నాయి. ఆనాడు విచారణకు పిలిస్తే.. ఆ సమయంలో నిరసన వ్యక్తం చేయాలని టీడీపీ భావిస్తే.. దానిని తప్పుబట్టిన కేసీఆర్ అండ్ కో.. ఇప్పుడు అదే పని చేయ డం చూస్తే.. బీఆర్ఎస్ నయా ట్రెండ్ రాజకీయాలు స్పష్టం అవుతున్నాయి. ఒక్క రేవంతే కాదు.. అనేక కేసుల్లో గతంలో విచార ణకు హాజరైన వారి విషయంలో బీఆర్ ఎస్ అప్పటి మంత్రులు ఇవే వ్యాఖ్యలు చేశారు.తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో బీఆర్ ఎస్ అధినేత.. మాజీ సీఎం కేసీఆర్‌ను విచారణకు పిలిచారు. అనేక చర్చలు.. ఆలోచనల అనంతరం.. కేసీఆర్ ఎట్టకేలకు.. విచారణకు ఒప్పుకొన్నారు. మొత్తంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమ యంలో సిట్ అధికారులు ఆయనను విచారించనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా భావిస్తున్న నేపథ్యంలో ఆయన విచారణకు ఎనలేని ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలావుంటే.. తమ అధినేతను విచారణకు పిలువుడేంది? అంటూ.. బీఆర్ ఎస్ కీలక నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ విచారణకురాజకీయ కోణాన్ని కూడా తొడిగేశారు. వాస్తవానికి ఎప్పటి నుంచో రాజకీయ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే.కానీ.. ఇప్పుడు కేసీఆర్‌ను విచారణకు పిలిచిన నేపథ్యంలో ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలకు, ధర్నాలకు పిలుపునిస్తూ.. మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు దర్నాలు నిర్వహించాలని.. పేర్కొన్నారు. అంతేకాదు.. కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి సర్కారు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని, రాజకీయ కక్షసాధింపులకు దిగుతోందని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్‌ను వేధిస్తున్నారని, దీనిలో భాగంగానే ఆయనను అవమానిస్తున్నారని కూడా కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు ఆయన పిలుపునిచ్చారు.

# కోనసీమకు నిర్మలమ్మ గుడ్ న్యూస్.. పలాసకు పంట పండినట్లే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కు పలు గుడ్ న్యూస్ లు చెప్పారు. ఇందులో ప్రధానంగా కోనసీమతో పాటు కొబ్బరి రైతులకు, పలాసకు పలు వరాలు కురిపించారు! ఇదే సమయంలో ఏపీలో ప్రత్యేక మైనింగ్ మిషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీనిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అవును... కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు లోక్ సభలో 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో.. ప్రధానంగా కోనసీమలోనూ, అటు శ్రీకాకుళంలోనూ ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి విషయంలో గుడ్ న్యూస్ లు చెప్పారు. ఇందులో భాగంగా... తీర ప్రాంతాల్లో కొబ్బరి చెట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తామని.. కాయలు కాయని చెట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు.అదేవిధంగా.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గంలోని మోరి.. శ్రీకాకుళంలోని పలాసలు జీడిపప్పు ఉత్పత్తికి ప్రత్యేక కేంద్రాలుగా ఉన్న నేపథ్యంలోనూ.. వారికీ గుడ్ న్యూస్ లు అందించారు. ఇందులో భాగంగా... జీడిపప్పు ఉత్పత్తి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. దీంతో.. ఆంధ్రప్రదేశ్ లోనే అతిపెద్ద జీడిపప్పు కేంద్రంగా ఉన్న పలాస వాసులకు ఇది శుభపరిణామమని అంటున్నారు!

**నాలుగు రాష్ట్రల్లో ప్రత్యేక మైనింగ్ మిషన్!:**

ఇదే క్రమంలో తాజా ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్... ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే రేర్ ఎర్త్ మినరల్స్ కోసం నాలుగు రాష్ట్రాల్లో స్పెషల్ ప్రోగ్రాం చేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా... ఒడిశా, కేరళ, తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్ లోనూ ప్రత్యేక మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**స్పందించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు!:**

తాజా కేంద్ర బడ్జెట్ పై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

స్పందిస్తూ... తాజా బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు సింహభాగం కేటాయింపులు జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదే క్రమంలో... శ్రీకకుళం జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న కొబ్బరికి తోడ్పాటు అందించే విధంగా ఈ ప్రోగ్రాం ఉందని.. ఇదే సమయంలో జీడి పంటకు సైతం తోడ్పాటు అందించే విధంగా కేటాయింపులు ఉండటం శుభపరిణామనని తెలిపారు.

ఇదె క్రమంలో... విదేశీ యాత్రలపై పన్ను తగ్గింపు చర్య పౌర విమానయాన రంగానికి మరింత ఊతమిస్తుందని చెప్పిన రామ్మోహన్ నాయుడు... ఏడు నగరాల మధ్య హైస్పీడ్ కారిడార్లు.. టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ, డేటా సెంటర్ల ఏర్పాటుకు తోడ్పాటు అందివడం మొదలైనవి ప్రగతిని సూచిస్తోన్నాయని అన్నారు. అదేవిధంగా... ప్రతీ జిల్లాలో బాలికల వసతి గృహం గొప్ప ఆలోచన అని తెలిపారు.

# మంచం బాక్స్ లో మనవడి మృతదేహం.. పైన అమ్మమ్మ పడక..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఓ బాలుడిని నైలాన్ తాడుతో సుమారు ఎనిమిది సార్లు గొంతు కోసి, అనంతరం ఇటుకతో అతని ముఖంపై గట్టిగా బాది, ఆ తర్వాత మృతదేహాన్ని బెడ్ బాక్స్ లో దాచి పెట్టు.. ఎవరికీ అనుమానం రాకుండా ఉండటానికన్నట్లు అనారోగ్యంతో ఉన్న తన అమ్మమ్మను నిందితుడు ఆ మంచంపై పడుకోబెట్టిన ఘటన తాజాగా తెరపైకి వచ్చింది. ఈ దారుణానికి గల కారణాలు తెరపైకి వస్తున్నా.. నిందితుడు చేసిన పని మాత్రం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

అవును... మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో దాదాపు 13 ఏళ్ల బాలుడు దారుణంగా హత్యకు గురవ్వడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శుక్రవారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో బాలుడు ఇంటి బయట నుంచి కనిపించకుండా పోవడంతో పాటు రాత్రి ఎంత సమయమైనా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్రంగా వెతికి, అతడు ఎప్పటికీ కనిపించకపోయే సరికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం.. వ్యవహారం వెలుగులోకి వచ్చింది!వివరాల్లోకి వెళ్తే... చిన్నారి అదృశ్యం గురించి శుక్రవారం అర్ధరాత్రి సమాచారం అందడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో మరుసటి రోజు తెల్లవారుజామున పోలీసులకు కొత్త సమాచారం అందింది. దీంతో.. వారు సమీపంలోని భవనం పైకప్పుకు చేరుకోగా.. అక్కడ అదృశ్యమైన బాలుడి జాకెట్ కనిపించింది. అదే స్థలంలో రక్తపు మరకలు కూడా కనిపించాయి. ఈ సమయంలో.. పోలీసులు ఇద్దరు కీలక అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.చిన్నారి అదృశ్యానికి ముందు ఆ భవనంపైనే ఆడుకుంటున్నట్లు కనిపించాడని పోలీసులు గుర్తించారు. దీనికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ లను స్వాధీనం చేసుకున్నారు. అయితే పోలీసులు బాలుడి గురించి వెతుకుతున్న సమయంలో వారితో పాటు ప్రధాన నిందితుడు రెహాన్ (21) కూడా వారితో తిరుగుతూ హడావిడి చేసినట్లు చెబుతున్నారు. అయితే.. అతడి ప్రవర్తన తప్పించుకునేలా కనిపించిందని.. అతని చేతులు, మెడపైనా గీతలు ఉన్నట్లు గుర్తించామని పోలీసులు చెబుతున్నారు. దీంతో... తమదైన శైలిలో విచారించేసరికి నేరం అంగీకరించాడని చెబుతున్నారు. అనంతరం.. బాలుడి మృతదేహాన్ని బెడ్ బాక్స్ లోపల దాచిపెట్టి, దానిపై తన అమ్మమ్మను పడుకోబెట్టినట్లు చెప్పాడు. అక్కడకు వెళ్లిన పోలీసులు.. అనారోగ్యంతో ఉన్న నిందితుడి అమ్మమ్మను మంచంపై నుంచి దింపి, ఆ మంచం తెరిచిచూస్తే... అదృశ్యమైన బాలుడి మృతదేహం దుప్పటిలో చుట్టి ఉంది. దీంతో.. వెంటనే హత్య కేసు నమోదు చేసిన పోలీసులు రెహాన్ ను అరెస్ట్ చేశారు.అయితే... నిందితుడు మైనర్ బాలుడిపై లైంగిక దాడికి ప్రయత్నించిన తర్వాత ఈ నేరం జరిగిందని అంటున్నారు. ఆ సమయంలో బాలుడు ప్రతిఘటించి కేకలు వేయడంతో.. నిందితుడు అతన్ని దారుణంగా చంపేశాడని చెబుతున్నారు. బాలుడి ఇంటి నుంచి కేవలం 30 మీటర్ల దూరంలో ఉన్న ఆరు అంతస్తుల భవనంపై ఈ హత్య జరిగింది. నేరాన్ని దాచి పెట్టడానికి బాలుడి మృతదేహాన్ని నాలుగొ అంతస్తులోకి తీసుకెళ్లి, మంచం బాక్స్ లో దాచి పెట్టారు! ఈ సమయంలో నిందితుడికి మరొ మైనర్ బాలుడు సహకరించినట్లు చెబుతున్నారు!

# రక్షణకు చైనా కంటే ఎక్కువ ఖర్చు... బడ్జెట్ లో కీలక కేటాయింపులు!

**హైదరాబాద్ పెన్ పవర్:** గత ఏడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ అనంతరం రక్షణ రంగానికి ఈ వార్షిక బడ్జెట్ లో భారీ కేటాయింపులు ఉండే అవకాశం ఉందనే చర్చల నడుమ.. వాటిని నిజం చేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటనలు చేశారుగత ఏడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ అనంతరం రక్షణ రంగానికి ఈ వార్షిక బడ్జెట్ లో భారీ కేటాయింపులు ఉండే అవకాశం ఉందనే చర్చల నడుమ.. వాటిని నిజం చేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా రక్షణ రంగానికి భారీ కేటాయింపులు చేశారు. ఇందులో భాగంగా.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రక్షణ రంగ కేటాయింపులు రూ.7,84,678.28 కోట్లు కావడం గమనార్హం. దీనిపై హర్షం వ్యక్తం అవుతోంది!



అవును... బడ్జెట్ లో రక్షణ రంగానికి కేటాయింపులు ఇటీవల తగ్గుతున్న జీడీపీ ధోరణిని తిప్పికొట్టాయి. ఈ క్రమంలో 2026-26 ఆర్థిక సంవత్సరానికి రూ.6,81,210.27 కోట్లు కేటాయించగా.. అది జీడీపీలో 1.91%గా ఉంది. అయితే తాజా కేటాయింపుల్లో అది రూ.7.84 లక్షల కోట్లుగా ప్రకటించడంతో.. రక్షణ రంగ కేటాయింపుల్లో దాదాపు 15% కంటే ఎక్కువ కేటాయింపులు జరిగినట్లయ్యింది. జీడీపీలో ఇది దాదాపు 2% కాగా.. ఇది రక్షణ కేటాయింపుల్లో చైనా కంటే ఎక్కువని చెబుతున్నారు!వాస్తవానికి 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపులు రూ.4.48 లక్షల కోట్లు (జీడీపీలో 2.25%!) గా ఉండగా.. 2022-23 కి రూ.5.25 లక్షల కోట్లకు.. 2023-24లో 5.94 లక్షల కోట్లకు పెరిగింది. ఇదే క్రమంలో... 2024-25లో రూ.6.2 లక్షల కోట్లు (జీడీపీలో 1.91%).. 2025-26లో రూ.6.81 లక్షల కోట్లు (జీడీపీలో 1.91%) కేటాయింపులు జరగ్గా.. తాజాగా సుమారు 15% పెరుగుదలతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.7.84 లక్షల కోట్లు (జీడీపీలో 1.997%) కేటాయింపులు ప్రకటించారు.

ప్రధానంగా గత ఏడాది పాకిస్థాన్ తో జరిగిన ఘర్షణ తర్వాత రక్షణ రంగ బడ్జెట్ పై చర్చ బలంగా నడిచింది. ఇలా పాక్ తో పాటు చైనా నుంచి బెదిరింపుల మధ్య సైనిక సంసిద్ధత, ఆధునీకరణపై మోడీ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బడ్జెట్ లో భారీ కేటాయింపులని చెబుతున్నారు. కాగా... ఇటీవల ఫ్రాన్స్ నుంచి 114 రాఫెల్ జెట్లను కొనుగోలు చేయడానికి రూ.3.25 లక్షల కోట్ల ఒప్పందాన్ని భారత్ ఆమోదించిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా స్పందించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్... ఈ బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా... ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మక విజయం తర్వాత.. దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే తమ సంకల్పాన్ని ఈ బడ్జెట్ బలోపేతం చేసిందని అన్నారు. ఇదే సమయంలో... భద్రత, అభివృద్ధి, స్వావలంబన మధ్య సమతుల్యత ను ఈ బడ్జెట్ బలపరుస్తుందని తెలిపారు.కాగా... స్టాక్ హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎస్ఐపీఆర్ఐ) డేటా ప్రకారం... అమెరికా తన జీడీపీలో సుమారు 3.4 శాతం రక్షణ కోసం ఖర్చు చేస్తుండగా... చైనా మాత్రం 1.7 శాతం ఖర్చు చేసుందని అంచనా. ఈ క్రమంలో తాజా బడ్జెట్ లో భారత్ తన జీడిపిలో సుమారు 2 శాతం (1.997%) కేటాయించడం గమనార్హం!

# ఒక యువతితో కిచెన్ లో జెఫ్రీ ఎప్ స్టీన్ సరసాలు.. వైరల్ వీడియో వెనుక కథేంటి?



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికన్ ఫైనాన్షియర్.. సంచలనం సృష్టించిన లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్ స్టీన్ మరణించి ఐదేళ్లు గడుస్తున్నా అతని చుట్టూ ఉన్న రహస్యాలు మాత్రం వీడటం లేదు. తాజాగా సోషల్ మీడియాలో ఒక వీడియో క్లిప్ విపరీతంగా చక్కర్లు కొడుతోంది. ఒక వంటగదిలో ఎప్ స్టీన్ ఉన్నట్లుగా అక్కడ ఒక యువతి చుట్టూ తిరుగుతూ ఆమెతో సరసాలు చేస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి..

**వైరల్ వీడియో నేపథ్యం**

ఎప్ స్టీన్‌కు సంబంధించిన అధికారిక పత్రాలు ఇటీవల అమెరికా కోర్టుల ద్వారా బహిర్గతమయ్యాయి. ఈ తరుణంలోనే ఈ వీడియో తెరపైకి రావడం గమనార్హం. నెటిజన్లు ఈ వీడియోను ఎప్ స్టీన్ ప్రైవేట్ దీవుల్లో లేదా అతని విల్లాలో జరిగిన అరాచకాలకు నిదర్శనంగా పేర్కొంటూ షేర్ చేస్తున్నారు. అయితే ఈ వీడియో ప్రామాణికతపై నెటిజన్లలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇప్పుడు బయటపడిన అధికారిక ఆధారాల్లో భాగమని కొందరు నమ్ముతున్నారు. ఇది పాత వీడియో కావచ్చని లేదా పక్కదారి పట్టించేందుకు ఎవరో కావాలని సర్క్యులేట్ చేస్తున్నారని మరికొందరు వాదిస్తున్నారు.

**ఫ్యాక్ట్-చెక్ సంస్థల విశ్లేషణ**

ప్రస్తుతానికి ఈ వీడియోపై ఎటువంటి అధికారిక ధృవీకరణ లేదు. స్వతంత్ర ఫ్యాక్ట్-చెక్ సంస్థలు.. మీడియా నిపుణులు.. ఇది ఏఐ డీప్ ఫేక్ టెక్నాలజీతో తీసింది కావచ్చని అంటున్నారు. ప్రస్తుత రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ఎవరినైనా పోలి ఉండే వీడియోలను సృష్టించడం సులభం. ఈ వీడియో డీప్ ఫేక్ అయ్యే అవకాశం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు విడుదల చేసిన వేల పేజీల డాక్యుమెంట్లలో పేర్లు, స్టేట్‌మెంట్లు ఉన్నాయి తప్ప, ఇటువంటి వీడియో క్లిప్‌లు బహిరంగంగా విడుదల కాలేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఈ వీడియోను మొదట ఎవరు పోస్ట్ చేశారనే దానిపై స్పష్టత లేదు. సాధారణంగా ఇటువంటి హై-ప్రొఫైల్ కేసుల్లో వీడియోలు ఉంటే అవి ఎఫ్.బీఐ వంటి దర్యాప్తు సంస్థల వద్ద గోప్యంగా ఉంటాయి.ఇటువంటి సున్నితమైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధృవీకరించని వీడియోలను షేర్ చేయడం వల్ల తప్పుదోవ పట్టించే సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతుంది. ప్రధాన మీడియా సంస్థలు కూడా ఈ వీడియోను అధికారికంగా గుర్తించలేదు. జెఫ్రీ ఎప్ స్టీన్ కేసులో చాలా మంది ప్రముఖుల పేర్లు బయటకు వచ్చిన మాట వాస్తవమే అయినా సోషల్ మీడియాలో కనిపించే ప్రతి వీడియో నిజం కాకపోవచ్చు. అధికారిక దర్యాప్తు సంస్థలు లేదా విశ్వసనీయ వార్తా సంస్థలు ధృవీకరించే వరకు వీటిని నమ్మకపోవడమే శ్రేయస్కరం.ప్రస్తుతం ఎప్ స్టీన్ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. కొత్త పత్రాలు మరిన్ని రహస్యాలను వెలుగులోకి తెచ్చే అవకాశం ఉంది. ఈ లోపు సోషల్ మీడియాలో వచ్చే వైరల్ క్లిప్పుల విషయంలో ప్రజలు సంయమనం పాటించాలని నిపుణులు కోరుతున్నారు.

# కిలో వెండి 2 లక్షల 65 వేల రూపాయలే.. 2 రోజుల్లో లక్షా 36 వేలు తగ్గింది..!




**హైదరాబాద్ పెన్ పవర్:** వారం రోజుల క్రితం కిలో వెండి ధర రూ.4 లక్షల ఆల్ టైమ్ రికార్డ్ మార్క్ టచ్ అయ్యింది. తులం బంగారం ధర దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. ఒకదానికి ఒకటి పోటీ పడుతూ గోల్డ్, సిల్వర్ రేట్లు పరుగులు పెట్టాయి. ధరలు ఆకాశనంటడంతో బంగారం, వెండి కొనడంపై సామాన్య మధ్య తరగతి ప్రజలు ఆశలు వదిలేసుకున్నారు. కానీ వారం రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది. బంగారం, వెండి ధరలు ఏ విధంగా పరుగులు పెట్టాయో అంతకు రెట్టింపు వేగంగా పతనం అయ్యాయి. ముఖ్యంగా వెండి ధర అయితే అమాంతం పడిపోయింది. కేవలం 2 రోజుల్లోనే లక్షా 36 వేల రూపాయలు తగ్గింది. వారం క్రితం నాలుగు లక్షల ఆల్ టైమ్ రికార్డ్ ధరను టచ్ అయిన వెండి.. బులియన్ మార్కెట్‌లో 2026, ఫిబ్రవరి 1వ తేదీన 2 లక్షల 65 వేలకు దిగొచ్చింది.

**వెండి, బంగారం ధరలు ఒక్కసారిగా కుప్పకూలడానికి కారణం ఇదే:**

వారం రోజులుగా పైపైకి దూసుకుపోతున్న బంగారం, వెండి ధరలు ఫిబ్రవరి 1న 2026-27 యూనియన్ బడ్జెట్, అంతర్జాతీయ పరిణామాలతో ఒక్కసారిగా కుప్పకూలాయి. గరిష్ట స్థాయిల నుంచి బంగారం ధర దాదాపు 20 శాతం మేర తగ్గుదలను చూసింది. రూ.లక్ష 82వేల 500 వద్ద ఉన్న బంగారం ధర ప్రస్తుతం రూ.లక్ష 47వేల 800 స్థాయికి పడిపోయింది.

వెండి ధరలో పతనం ఇంకా ఎక్కువగా ఉంది. ఏకంగా 36 శాతం క్షీణించిన వెండి, రూ. 4లక్షల 20వేల నుంచి రూ.2లక్షల 65వేల 650కు దిగొచ్చింది. దీనికి కారణాలను పరిశీలిస్తే.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కొత్త ఛైర్మన్‌గా కెవిన్ వార్ష్ ఎంపిక కావడంతో డాలర్ బలపడటం, పెట్టుబడిదారులు లాభాల బుక్కింగ్‌కి మొగ్గు చూపడం ఈ పతనానికి ప్రధాన కారణాలు. బడ్జెట్‌లో సుంకాల తగ్గింపు ఉంటుందని ఆశించిన ఇన్వెస్టర్లకు నిరాశ ఎదురవ్వడంతో మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. రానున్న రోజుల్లో ధరలు మరింత నిలకడగా ఉండే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

# సెమీకండక్టర్ మిషన్ 2.0.. చిప్ తయారీ రంగానికి రూ.40వేల కోట్ల బూస్టప్..




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశాన్ని గ్లోబల్ హై-టెక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ఈసారి బడ్జెట్లో నిర్మలా సీతారామన్ నిర్ణయాలు ప్రకటించారు. గతంలో విజయవంతమైన సెమీకండక్టర్ మిషన్ 1.0కు కొనసాగింపుగా.. ఈసారి ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0ను ఆమె ప్రారంభించారు. కేవలం విడిభాగాలను అసెంబ్లింగ్ చేయడమే కాకుండా.. సెమీకండక్టర్ మేధో సంపత్తి(ఐపీ), ముడి పదార్థాల తయారీలో భారత్‌ను స్వయంసమృద్ధం చేయడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం.

**బడ్జెట్ హైలైట్స్ పరిశీలిస్తే:**

ISM 2.0 ప్రారంభం: చిప్ డిజైన్, మెటీరియల్స్, ఎక్విప్‌మెంట్ తయారీపై ప్రత్యేక దృష్టి.

ఎలక్ట్రానిక్స్ బూస్ట్: ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్ కేటాయింపులను రూ.22వేల 919 కోట్ల నుండి ఏకంగా రూ. 40వేల కోట్లకు పెంచారు.

సుంకాల రద్దు: టీవీ పరికరాలు, కెమెరాలు, వీడియో గేమ్ తయారీ విడిభాగాలపై దిగుమతి సుంకాన్ని ఏప్రిల్ 1 నుండి రద్దు చేశారు. ఇది ఎంటర్టైన్మెంట్ అండ్ గేమింగ్ రంగానికి పెద్ద ఊరట.

నైపుణ్యాభివృద్ధి: పరిశ్రమల నేతృత్వంలో రీసెర్చ్, శిక్షణ కేంద్రాల ఏర్పాటు ద్వారా యువ ఇంజనీర్లకు ఉపాధి కల్పన.నిర్మలమ్మ ప్రకటనలపై టెక్ దిగ్గజాలు సానుకూలంగా స్పందించారు. మౌలిక సదుపాయాలకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయించడం, మైక్రోవేవ్ వంటి గృహోపకరణాలపై సుంకాలు తగ్గించడం వల్ల దేశీయ తయారీ రంగం బలోపేతం అవుతుందన్నారు పానాసోనిక్ ఇండియా సీఈఓ తడాషి చిబా. ఈ బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ తయారీలో కేవలం పరిమాణం కంటే నాణ్యతకు ప్రాధాన్యతనిస్తుందని, ఇది యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని హర్షం వ్యక్తం చేశారు టెక్నో ఇండియా సీఈఓ అరిజిత్ తలపాత్ర.ఎల్జీ ఎలక్ట్రానిక్స్, సెల్లెకార్ ప్రతినిధులు కూడా సెమీకండక్టర్ మిషన్ 2.0, ఎంఎస్ఎంఈ నిధుల పెంపును స్వాగతించారు. కాంపోనెంట్ సప్లై చైన్ బలోపేతం కావడం వల్ల భారత్ గ్లోబల్ వాల్యూ చైన్‌లో పైకి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి ఈ బడ్జెట్ భారతదేశాన్ని చిప్ తయారీ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడానికి గట్టి పునాది వేసిందని నిపుణులు చెబుతున్నారు.

# ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్.. ఆన్ లైన్ అప్లికేషన్.. పూర్తి వివరాలు ఇవే..!




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి, అర్హత గలఅభ్యర్థులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. అప్లికేషన్ సమర్పించడానికి చివరి తేదీ మార్చి 07.

**ఖాళీలు: 120.**

విభాగాల వారీగా ఖాళీలు: సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ (డీఆర్) టెలికాం స్ట్రీమ్ 95, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ (డీఆర్) ఫైనాన్స్ స్ట్రీమ్ 25.

**ఎలిజిబిలిటీ**

**టెలికాం స్ట్రీమ్:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రానిక్స్ టెలికమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగంలో కనీసం 60 శాతం మార్కులతో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ / బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ డిగ్రీ లేదా సమాన ఇంజినీరింగ్ అర్హత కలిగి ఉండాలి.

**ఫైనాన్స్ స్ట్రీమ్:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి చార్టర్డ్ అకౌంటెంట్, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ పూర్తిచేసి ఉండాలి.

**వయోపరిమితి:** 21 నుంచి 30 ఏండ్ల మధ్యలో ఉండాలి. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వ్ వర్గాలకు **వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.**

**అప్లికేషన్:** ఆన్‌లైన్ ద్వారా.

అప్లికేషన్ ప్రారంభం: ఫిబ్రవరి 05.

అప్లికేషన్ ఫీజు: అన్‌రిజర్వ్డ్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.2500. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ.1250.

లాస్ట్ డేట్: మార్చి 07.

సెలక్షన్ ప్రాసెస్: రాత పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

పూర్తి వివరాలకు https://bsnl.co.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# స్టార్ లింక్ ఫోన్లు వచ్చేస్తున్నాయ్ : మస్క్ హింట్ ఇచ్చాడంటే.. వస్తున్నట్లే..





**హైదరాబాద్ పెన్ పవర్:** ఎలన్ మస్క్.. హింట్ ఇచ్చాడు. సెల్ ఫోన్ల తయారీలోకి వస్తున్నట్లు.. అవును.. స్టార్ లింక్ పేరుతో మొబైల్ ఫోన్లను తీసుకురానున్నట్లు చెబుతున్నాడు ఎలన్ మస్క్. శాటిలైట్ రంగంలో ఇప్పటికే తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న ఎలన్ మస్క్.. డైరెక్ట్ శాటిలైట్ నుంచి ఇంటర్నెట్ ఇస్తున్నాడు. స్టార్ లింక్ పేరుతో వైర్ లెస్ ఇంటర్నెట్ ఉండనే ఉంది.. స్టార్ లింక్ ను మరింత ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో.. స్టార్ లింక్ మొబైల్ ఫోన్లు తీసుకురాబోతున్నట్లు హింట్ ఇచ్చాడు ఎలన్ మస్క్. ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ స్మార్ట్‌ఫోన్లపై మరోసారి పుకార్లు ఊపందుకున్నాయి. త్వరలో స్టార్‌లింక్ స్మార్ట్‌ఫోన్లు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ ఫోన్లు AI ఫీచర్లతో పాటు స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్‌కు డైరెక్ట్ కనెక్షన్ తో పనిచేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.స్టార్‌లింక్ స్మార్ట్‌ఫోన్లపై ఎలన్ మస్క్ ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు. అయితే ఒక యూజర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ..స్టార్‌లింక్ స్మార్ట్‌ఫోన్ ఫీచర్లు, పనిచేసే విధానం గురించి పరోక్షంగా ప్రస్తావించడం చర్చకు దారి తీసింది.తన పోస్టులో ఎలన్ మస్క్ ఇలా చెప్పారు. స్టార్‌లింక్ ఫోన్లు సాధారణ స్మార్ట్‌ఫోన్ల కావని, ఇవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో అత్యంత అధునాతన పనితీరును అందిస్తాయని తెలిపారు. అంతేకాదు, ఈ డివైజ్‌లలో పవర్‌ఫుల్ న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్లు (NPU) ప్రాసెసర్లు ఉండనున్నట్లు సూచించారు.ఈ ప్రాసెసర్లు AI, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ వంటి క్లిష్టమైన పనులను అత్యంత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రూపొందించిన మైక్రోప్రాసెసర్లు. దీంతో భవిష్యత్‌లో స్మార్ట్‌ఫోన్ల పనితీరులో విప్లవాత్మక మార్పులు వచ్చే అవకాశముందని టెక్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. స్టార్‌లింక్ స్మార్ట్‌ఫోన్లు నిజంగా మార్కెట్‌లోకి వస్తే, ఇంటర్నెట్ కనెక్టివిటీ, ఏఐ వినియోగం, మొబైల్ టెక్నాలజీ రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్లే అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# బడ్జెట్ 2026లో డీప్-టెక్‌పై ఫోకస్.. క్రిప్టో రంగానికి ప్రయోజనం ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర బడ్జెట్ 2026 భవిష్యత్ సాంకేతికతలపై భారత్ వేయబోయే భారీ అడుగులకు స్పష్టమైన దిశానిర్దేశం చేసింది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్-టెక్ రంగాలకు పెద్దపీట వేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో కొత్త ఉత్తేజాన్ని నింపుతున్నాయి. 'ఇండియాఏఐ మిషన్' కోసం ఏకంగా రూ.2వేల కోట్లు కేటాయించడం, అలాగే విద్య, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు రూ.500 కోట్లతో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయడం టెక్నాలజీ పట్ల ప్రభుత్వానికి ఉన్న విజన్‌ను సుస్పష్టం చేసింది.ఈ బడ్జెట్ ప్రతిపాదనలు కేవలంఏఐ కే పరిమితం కాకుండా.. డీప్-టెక్ ఆవిష్కరణలను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధుల సేకరణ మార్గాలను కూడా సుగమం చేశాయి. ఈ నేపథ్యంలో బ్లాక్‌చైన్ టెక్నాలజీని కూడా డీప్-టెక్ స్టాక్‌లో భాగంగానే చూడాల్సి ఉంటుందని అంటున్నారు నిపుణులు. డేటా సమగ్రతను కాపాడటంలో, ప్రోటోకాల్ స్థాయిలో నమ్మకాన్ని కలిగించడంలో.. విలువైన డేటా ట్రాన్స్‌ఫర్ బ్లాక్‌చైన్ అత్యంత కీలకంగా మారింది. ప్రభుత్వం డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలనుకోవడం బ్లాక్‌చైన్ వంటి సాంకేతికతలకు పరోక్షంగా పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తుంది.క్రిప్టో రంగం విషయానికొస్తే.. ఈ బడ్జెట్ ప్రభావం కేవలం ధరల హెచ్చుతగ్గుల వంటి స్వల్పకాలిక అంశాల మీద కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాల మీద ఉంటుందన్నారు జియోటస్ క్రిప్టో ఎక్స్ఛేంజ్ సీఈఓ విక్రమ్ సుబ్బురాజ్ అన్నారు. దేశీయంగా ఏఐ పెరగడం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యత నియంత్రిత పద్ధతుల్లో 'ఇండియా-ఫస్ట్' అప్లికేషన్లను రూపొందించే మౌలిక సదుపాయాలు క్రిప్టో రంగానికి అసలైన బలాన్నిస్తాయని సుబ్బురాజ్ అన్నారు. ఊహాగానాలతో కూడిన ట్రేడింగ్ కంటే.. బ్లాక్‌చైన్ ద్వారా సురక్షితమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే లక్ష్యంగా ఈ పరిణామాలు సాగనున్నాయని అభిప్రాయపడ్డారు. మొత్తానికి రాబోయే దశాబ్ద కాలంలో కేవలం మార్కెట్ సైకిల్స్ మీద ఆధారపడకుండా.. పటిష్టమైన టెక్నాలజీ పునాదుల మీద క్రిప్టో, బ్లాక్‌చైన్ రంగాలు నిలదొక్కుకునేలా ఈ బడ్జెట్ సంకేతాలిస్తోంది. ఎంటర్‌ప్రైజ్ అడాప్షన్, భద్రతతో కూడిన ఆర్థిక లావాదేవీల వైపు భారత్ అడుగులు వేస్తోంది. ఇది అంతిమంగా టెక్నాలజీని నమ్ముకున్న ఇన్వెస్టర్లకు, డెవలపర్లకు గొప్ప అవకాశంగా మారనుందని అంటున్నారు సుబ్బురాజ్.

# రూపాయి ఆదాయంలో.. 20 పైసలు వడ్డీలే కడుతున్న మోడీ సర్కార్




**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర బడ్జెట్ అనగానే మనకు లక్షల కోట్ల గణాంకాలు వినిపిస్తాయి. కానీ సామాన్యులకు అర్థమయ్యేలా చెప్పాలంటే.. కేంద్ర ప్రభుత్వం సంపాదించే ప్రతి రూపాయిలో ఎంత భాగం ఎక్కడి నుండి వస్తోంది? దాన్ని దేనికోసం ఎంత ఖర్చు చేస్తోంది? అనే లెక్కలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. దీనికి సంబంధించిన ఆసక్తికరమైన లెక్కలు ఇప్పుడు తెలుసుకుందాం...

ముందుగా నిర్మలా సీతారామన్ 2026 ఆర్థిక సంవత్సరానికిగాను మొత్తంగా రూ.53లక్షల 47వేల 315 కోట్ల కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ.3లక్షల 33వేల150 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ.18లక్షల 14వేల165 కోట్లుగా ఉండబోతున్నట్లు బడ్జెట్లో ప్రకటించారు. బడ్జెట్ 202627 ప్రకారం పన్నుల ద్వారా రూ.28లక్షల 66వేల 922 కోట్ల ఆదాయం సమకూరుతుందని వెల్లడించారు. రూ.6లక్షల 66వేల 228 కోట్ల పన్నేతర ఆదాయం వస్తుందని తెలిపారు. రుణాల రికవరీ రూ.38వేల 397 కోట్లుగా ఉండనున్నారు. ఇతర వసూళ్లు రూ.80వేల కోట్లుగా పేర్కొన్నారు. అప్పులు ఇతర వసూళ్లు రూ.16లక్షల 95వేల 768 కోట్లు వస్తాయని అంచనా వేశారు. ఇలా మొత్తం ఆదాయంరూ.53లక్షల 47వేల 315 కోట్లు ఉండగా దానికి సరిపడా ఖర్చులు కూడా బడ్జెట్ లెక్కల్లో సర్దుబాటు చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.

**ఆదాయం ఎక్కడి నుంచి ఎంత వస్తోంది?**

ప్రభుత్వ ఖజానాకు వచ్చే ప్రతి రూపాయిలో అత్యధిక భాగం అంటే 64 పైసలు పన్నుల ద్వారానే వస్తోంది. ఇందులో ఇన్కమ్ టాక్స్ నుంచి వాటా 21 పైసలు కాగా, కార్పొరేట్ పన్ను 18 పైసలు, జీఎస్టీ వసూళ్ల నుంచి మరో 15 పైసలు వస్తున్నాయి. అయితే ఉన్న ఆదాయం సరిపోకపోవడంతో ప్రభుత్వం ప్రతి రూపాయిలో 24 పైసలను అప్పుల ద్వారా కూడబెట్టుకుంటోంది ఖర్చుల కోసం. ఇక చివరిగా ఎక్సైజ్ సుంకం ద్వారా 6 పైసలు, కస్టమ్స్ డ్యూటీ ద్వారా 4 పైసలు ఆదాయం లభిస్తోంది.

**మరి ప్రతి రూపాయిలో దేనికి ఎంత ఖర్చవుతోంది..?**

తాజా బడ్జెట్ చూస్తే అప్పుల వడ్డీలకే మోడీ ప్రభుత్వం భారీగా చెల్లింపులు చేస్తున్నట్లు తేలిపోయింది. ముందుగా ప్రభుత్వ ఖర్చుల జాబితాను పరిశీలిస్తే.. ఒక ఆందోళనకరమైన విషయం కనిపిస్తుంది. మోడీ ప్రభుత్వం సంపాదించే ప్రతి రూపాయిలో ఏకంగా 20 పైసలు కేవలం అప్పులపై వడ్డీలు చెల్లించడానికే వెళ్లిపోతోంది. ఇక రాష్ట్రాలకు పన్నుల వాటా రూపంలో ఇచ్చేది 22 పైసలు.

ఇక ప్రతి రూపాయిలో 42 పైసలు వడ్డీలకు, రాష్ట్రాల వాటా కింద పోతోంటే మిగిలిన డబ్బు ఖర్చు వివరాలను పరిశీలిస్తే.. 17 పైసలు కేంద్ర ప్రభుత్వ పథకాలకే వెళుతోంది. దీని తర్వాత రక్షణ రంగానికి సంపాదించే ప్రతి రూపాయిలో 11 పైసలు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ పథకాలకు 8 పైసలు, సబ్సిడీలకు 6 పైసలు, పెన్షన్లకు 2 పైసలు, ఇతర ఖర్చులకు 7 పైసలు, ఫైనాన్స్ కమిషన్ (ట్రాన్స్‌ఫర్లకు 7 పైసలు ఖర్చు చేస్తోంది మోడీ ప్రభుత్వం. ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నప్పటికీ.. గతంలో చేసిన అప్పులకు చెల్లిస్తున్న వడ్డీలు బడ్జెట్‌లో ఐదవ వంతును హరించివేస్తున్నాయి. అప్పులపై ఆధారపడటం తగ్గించి, ఆదాయ వనరులను పెంచుకోవడం ద్వారానే ఈ వడ్డీల భారం నుండి సెంట్రల్ గవర్నమెంట్ బయటపడగలమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదంతా తిరిగి పన్నుల రూపంలో సామాన్య మధ్యతరగతి ప్రజలపైనే అంతిమంగా భారం పడుతుందని వారు అంటున్నారు.

# టాక్స్ హాలీడే.. డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ: భారతదేశంలో డేటా సెంటర్ల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో ఆర్థికమంత్రి గణనీయమైన రాయితీని ఇచ్చారు. 2047 వరకు డేటా సెంటర్ల ద్వారా క్లౌడ్ సేవలు అందించే విదేశీ కంపెనీలకు టాక్స్ హాలీడే ప్రకటించారు. తద్వారా ఆయా కంపెనీలకు పన్ను మినహాయింపు వర్తిస్తుంది. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలను భారత్‌లో పెట్టుబడులు పెట్టేలా ఆకర్షించడం దీని వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. అయితే ఈ టాక్స్ హాలీడే పొందాలంటే విదేశీ కంపెనీలు ఇండియాలోని ఏదైనా సంస్థతో జతకట్టి వారి సేవలను కస్టమర్లకు అందించాలి. తద్వారా అలా జతకట్టిన భారతీయ కంపెనీలకు 1.5% సేఫ్ హార్బర్ లాభం చేకూరుతుందని తెలిపారు.

# కెరీర్ బాగుండాలంటే వెంటనే ఇలా చేస్తే చాలు



మీరు ఆఫీసులో ఎంత కష్టపడినా ఆశించిన గుర్తింపు రావడం లేదా..? ప్రతి పనిలో ఏదో ఒక ఆటంకం ఎదురవుతోందా..? అయితే మీ కష్టంతో పాటు మీరు రోజూ తీసుకెళ్లే ఆఫీస్ బ్యాగ్‌లో ఉన్న వస్తువులు కూడా దీనికి కారణం కావచ్చు. అందులో మనం పెట్టే కొన్ని వస్తువులు మన ప్రగతిని అడ్డుకుంటాయని శాస్త్రం చెబుతోంది. మరి మీ కెరీర్ సాఫీగా సాగాలంటే మీ బ్యాగ్‌లో ఏవి ఉండాలి..? మనం ఇంటి నుండి ఆఫీస్‌కు వెళ్లేటప్పుడు వెంట తీసుకెళ్లే బ్యాగ్ కేవలం వస్తువులను సర్దుకునేది మాత్రమే కాదు, అది మన వృత్తిపరమైన శక్తికి ప్రతిరూపం. వాస్తు శాస్త్రం ప్రకారం.. మన ఇంట్లోని దిశలు ఎంత ముఖ్యమో, మనం రోజూ వాడే వస్తువుల స్థితిగతులు కూడా అంతే ముఖ్యం. తెలిసి తెలియక మనం ఆఫీస్ బ్యాగ్‌లో పెట్టే కొన్ని వస్తువులు మన పనిలో ఆటంకాలను, మనసులో గందరగోళాన్ని సృష్టిస్తాయి. మరి మీ బ్యాగ్‌లో ఏవి ఉండాలి? చాలామందికి షాపింగ్ చేసిన బిల్లులు లేదా తిన్న వస్తువుల రిసీప్ట్‌లను బ్యాగ్‌లో వేయడం అలవాటు. వాస్తు ప్రకారం.. పాత బిల్లులు ప్రతికూల శక్తిని కలిగి ఉంటాయి. ఇవి మీ మనసులో అనవసరమైన గందరగోళాన్ని సృష్టించి, పనిపై ఏకాగ్రత దెబ్బతినేలా చేస్తాయి. ఇది చివరికి మిమ్మల్ని మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. కత్తెర్లు, బ్లేడ్లు లేదా ఇతర పదునైన వస్తువులను నేరుగా బ్యాగ్‌లో ఉంచడం వాస్తు రీత్యా అశుభం. ఇవి ప్రతికూలతను పెంచడమే కాకుండా మీ వృత్తిపరమైన అభివృద్ధిని అడ్డుకుంటాయి. ఒకవేళ తప్పనిసరిగా ఉంచాల్సి వస్తే వాటిని ఒక పౌచ్‌లో లేదా కవర్‌లో చుట్టి మాత్రమే ఉంచాలి. రాకపోయినా లేదా విరిగిపోయినా పెన్నులను బ్యాగ్‌లోనే ఉంచడం మనం చేసే అతిపెద్ద తప్పు. విరిగిన పెన్నులు, పనిచేయని ఛార్జర్లు, పాడైపోయిన హెడ్‌ఫోన్‌లు మన శక్తిని క్షీణింపజేస్తాయి. ఇవి బ్యాగ్‌లో ఉంటే మీ పనులు కూడా అలాగే నిలిచిపోతాయని లేదా ఆలస్యం అవుతాయని వాస్తు నియమాలు చెబుతున్నాయి. దువ్వెనలు, పెర్ఫ్యూమ్‌లు లేదా ఇతర వ్యక్తిగత పరిశుభ్రత వస్తువులను బ్యాగ్‌లో ఇష్టమొచ్చినట్లు పడేయకూడదు. వాటిని ఒక ప్రత్యేక పౌచ్‌లో ఉంచి బ్యాగ్‌లో సర్దుకోవాలి. వీలైతే వీటిని ఆఫీస్ డ్రాయర్‌లో ఉంచుకోవడం ఇంకా మంచిది. వారానికి ఒకసారి మీ బ్యాగ్‌ని ఖాళీ చేసి, అనవసరమైన కాగితాలను, చెత్తను తొలగించండి. వస్తువులను సర్దుకున్న తీరు మీ వ్యక్తిత్వాన్ని మరియు మీ పని పట్ల మీకున్న శ్రద్ధను ప్రతిబింబిస్తుంది. ఈ చిన్న చిన్న మార్పులు చేసుకోవడం వల్ల మీ పని వాతావరణంలో సానుకూలత పెరుగుతుంది. మీ ఆఫీస్ బ్యాగ్ ఎంత శుభ్రంగా, పద్ధతిగా ఉంటే మీ కెరీర్ అంత వేగంగా పురోగతి చెందుతుంది.

# బాత్రూమ్‌లో అద్దం ఈ దిశలో ఉంటే కోటీశ్వరులు రోడ్డున పడాల్సిందేనా

ఇంట్లో అనవసరమైన గొడవలు జరుగుతున్నాయా..? ఎంత సంపాదించినా డబ్బు చేతిలో నిలవడం లేదా..? అయితే మీ బాత్రూమ్ అద్దాన్ని ఒకసారి గమనించండి. వాస్తు ప్రకారం బాత్రూంలో అద్దం ఉంచడానికి కొన్ని కచ్చితమైన నియమాలు ఉన్నాయి. తప్పుడు దిశలో ఉంచిన అద్దం ఇంట్లో ఒత్తిడిని, అశాంతిని పెంచుతుంది. అద్దం ఎటువైపు ఉండాలి? చాలామంది ఇళ్లలో వాస్తు అనగానే కేవలం పూజ గది, వంట గది లేదా బెడ్ రూమ్ దిశల గురించి మాత్రమే ఆలోచిస్తారు. కానీ మనం నిత్యం ఉపయోగించే బాత్రూమ్ వాస్తు కూడా మన జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా బాత్రూంలో ఉండే అద్దం విషయంలో చేసే చిన్న తప్పులు ఇంట్లో ప్రతికూల శక్తిని పెంచుతాయని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు. బాత్రూంలో అద్దం ఉండటంలో తప్పు లేదు కానీ అది ఎటువైపు ఉందనేదే ముఖ్యం. బాత్రూమ్‌లో ఉత్తరం లేదా తూర్పు గోడపై అద్దం ఉంచడం అత్యంత శుభప్రదం. ఇది ఇంట్లో సానుకూల శక్తిని పెంచుతుంది. బాత్రూమ్ తలుపుకు నేరుగా ఎదురుగా అద్దం అస్సలు ఉండకూడదు. తలుపు తీయగానే మన కళ్లు నేరుగా అద్దం మీద పడితే, బయటి నుంచి వచ్చే ప్రతికూల శక్తి తిరిగి ఇంట్లోకి ప్రవహించే అవకాశం ఉంది. అద్దం అందంగా ఉందని ఏ ఆకారంలో పడితే ఆ ఆకారంలో కొనకూడదు. వాస్తు, జ్యోతిష్య శాస్త్రాల ప్రకారం..చతురస్రాకార లేదా దీర్ఘచతురస్రాకార అద్దాలు మాత్రమే బాత్రూమ్‌కు శ్రేయస్కరం. ఇవి మన ఆలోచనల్లో సమతుల్యతను, మనశ్శాంతిని పెంపొందించడంలో సహాయపడతాయి. గుండ్రని లేదా అపసవ్య ఆకారంలో ఉన్న అద్దాలను నివారించడం మంచిది. చాలామంది బాత్రూంలో అద్దం



పగిలినా లేదా మచ్చలు పడినా పట్టించుకోరు. కానీ విరిగిన లేదా పగిలిన అద్దం ఇంట్లో ఒత్తిడిని, మానసిక అశాంతిని కలిగిస్తుంది. అద్దంపై మురికి పేరుకుపోవడం వల్ల అది ప్రతికూలతను ఆకర్షిస్తుంది. కాబట్టి బాత్రూమ్ అద్దం ఎల్లప్పుడూ మెరుస్తూ, శుభ్రంగా ఉండాలి. ఒకవేళ అద్దం దెబ్బతింటే వెంటనే మార్చేయడం ఉత్తమం. బాత్రూంలో అద్దం పెట్టడం వల్ల కష్టాలు వస్తాయని కొందరు నమ్ముతుంటారు. కానీ జ్యోతిష్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అది కేవలం అపోహ మాత్రమే. పైన చెప్పిన విధంగా సరైన దిశ, సరైన ఆకారం, శుభ్రతను పాటిస్తే ఆ అద్దం మీకు ఎటు వంటి హాని చేయదు సదా సానుకూల ఫలితాలనే ఇస్తుంది.

## నిమ్మరసంలో ఈ ఒక్కటి కలిపి తాగితే కొవ్వు ఐస్‌లా కరగాల్సిందే



చాలామంది బరువు తగ్గడానికి ప్రతిరోజూ ఉదయం పరగడుపున నిమ్మరసం తాగుతుంటారు. అయితే ఈ డ్రింక్‌కు మరింత శక్తిని ఇచ్చే ఒక అద్భుతమైన చిట్కా ఉంది. అదే చియా సీడ్స్. కప్పు నిమ్మరసంలో ఒక టేబుల్ స్పూన్ చియా విత్తనాలను కలిపి ఒక 10 నిమిషాలు నానబెట్టి తాగితే.. అది కేవలం బరువు తగ్గడానికే కాకుండా శరీరానికి ఎన్నో రకాల పోషకాలను అందిస్తుంది. బరువు తగ్గడానికి భేష్: చియా గింజలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవి నీటిని పీల్చుకుని జెల్‌లా తయారవుతాయి. ఉదయాన్నే ఈ డ్రింక్ తాగడం వల్ల కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. దీనివల్ల అనవసరమైన ఆకలి బాధలు తగ్గి కేలరీల వినియోగం తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మ్యాజిక్ డ్రింక్. జీర్ణక్రియ మెరుగుపడుతుంది:చియా గింజల్లోని పీచు పదార్థం ప్రేగుల కదలికలను సులభతరం చేస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా మలబద్ధకం వంటి సమస్యలు తొలగి కడుపు శుభ్రంగా ఉంటుంది. గుండెకు రక్షణ కవచం: ఈ విత్తనాల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. నిమ్మరసంలోని యాంటీ ఆక్సిడెంట్లతో కలిపి వీటిని తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. షుగర్ లెవల్స్ కంట్రోల్: మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ఒక గొప్ప వరం. చియా గింజలు రక్తప్రవాహంలోకి చక్కెర విడుదలను నెమ్మదింపజేస్తాయి. దీనివల్ల గ్లూకోజ్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా అదుపులో ఉంటాయి. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. వ్యాధి నిరోధక శక్తి: నిమ్మకాయలో విటమిన్-సి, చియా గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి కణాలను రక్షిస్తాయి. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఉండటమే కాకుండా చర్మం కూడా కాంతివంతంగా మారుతుంది.

## ఈ టైమ్‌లో తుమ్మితే అదృష్టమా..?



మనం ఏదైనా శుభకార్యానికి వెళ్తున్నా లేదా ముఖ్యమైన పని మీద ఇంటి నుండి బయటకు అడుగుపెడుతున్నా.. అప్పుడే ఎవరైనా తుమ్మితే చాలు, అడుగు తీసి అడుగు ముందుకు పడదు. తుమ్మారు.. కాసేపు ఆగి వెళ్లు అని ఇంట్లోని పెద్దలు హెచ్చరిస్తుంటారు. అసలు తుమ్ము ఎందుకు అశుభం? శకున శాస్త్రం ప్రకారం కొన్ని సమయాల్లో తుమ్మడం వల్ల అదృష్టం కూడా వరిస్తుందని మీకు తెలుసా? మనం ఏదైనా ముఖ్యమైన పని మీద బయటకు వెళ్తున్నప్పుడు ఎవరైనా తుమ్మితే చాలు.. కాసేపు ఆగి వెళ్లు అని ఇంట్లోని పెద్దలు చెబుతుంటారు. తుమ్మును అశుభంగా భావించడం మన సమాజంలో తరతరాలుగా వస్తున్న ఒక నమ్మకం. అయితే శకున శాస్త్రం ప్రకారం ప్రతి తుమ్ము అశుభం కాదు.. కొన్ని సమయాల్లో తుమ్మడం వల్ల అదృష్టం వరిస్తుందని, ధనలాభం కలుగుతుందని మీకు తెలుసా? బయటకు వెళ్లేటప్పుడు: ఇంటి నుండి బయలుదేరేటప్పుడు లేదా ఎవరైనా మీ ముందు తుమ్మినప్పుడు అది చేసే పనిలో వైఫల్యాన్ని సూచిస్తుందని నమ్ముతారు. ఇలాంటప్పుడు కాసేపు ఆగి నీళ్లు తాగి వెళ్లడం మంచిదని అంటారు.పాలు మరిగేటప్పుడు: పాలు పొయ్యి మీద ఉన్నప్పుడు ఇంట్లోని స్త్రీలు తుమ్మడం అశుభంగా భావిస్తారు. ఇది కుటుంబ సభ్యుల అనారోగ్యాన్ని సూచిస్తుందని నమ్మకం.వాదనల సమయంలో: ఎవరితోనైనా గొడవ పడుతున్నప్పుడు తుమ్ము వస్తే, ఆ పరిస్థితి మరింత దిగజారబోతోందని అర్థం.జంతువుల తుమ్ము: బయటకు వెళ్లేటప్పుడు కుక్క తుమ్మితే అది ఏదో తెలియని ముప్పుకు లేదా విపత్తుకు సంకేతమని చెబుతారు. తుమ్ము ఎప్పుడూ చెడు చేయదు కొన్నిసార్లు అది శుభసూచకం కూడా..మందులు వేసుకునేటప్పుడు: మీరు అనారోగ్యంతో ఉండి మందులు వేసుకునే సమయంలో తుమ్ము వస్తే, మీరు చాలా త్వరగా కోలుకుంటారని దానికి అర్థం.కొత్త వస్తువులు కొనేటప్పుడు: ఏదైనా వస్తువు కొనేటప్పుడు తుమ్మడం శుభప్రదం. ఇది భవిష్యత్తులో ఆ వస్తువు వల్ల మీకు ఆనందం, లాభం కలుగుతాయని సూచిస్తుంది. శుభకార్యాల చర్చల్లో: ఏదైనా మంచి పని గురించి మాట్లాడుకుంటున్నప్పుడు తుమ్మడం విజయాన్ని మరియు ఊహించని ఆర్థిక లాభాన్ని సూచిస్తుంది.శకునాలు ఎలా ఉన్నా తుమ్ము అనేది శరీరంలోని ఒక సహజమైన ప్రక్రియ. ముక్కులోకి వెళ్ళిన ధూళి లేదా ఇతర కణాలను బయటకు పంపడానికి శరీరం చేసే ప్రయత్నమే తుమ్ము. శకునం బాలేదని వచ్చే తుమ్మును బలవంతంగా ఆపుకోవద్దు. అలా చేయడం వల్ల కళ్ళపై, చెవులపై, మెదడులోని రక్త నాళాలపై తీవ్ర ఒత్తిడి పడి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. నమ్మకాలు మన సంస్కృతిలో భాగం, కానీ వాటిని గుడ్డిగా నమ్మి ఆరోగ్యాన్ని పాడుచేసుకోకూడదు. తుమ్ము వచ్చినప్పుడు సందర్భాన్ని బట్టి జాగ్రత్త పడటం మంచిదే కానీ సహజమైన శారీరక ధర్మాన్ని గౌరవించడం అంతకంటే ముఖ్యం.

# షాంపూతో స్నానం.. జుట్టు ఊడకుండా చిట్కా..




ప్రతి ఒక్కరి అందంలో జుట్టుదే ప్రధాన పాత్ర. అందుకే ప్రతి ఒక్కరూ జుట్టు నల్లగా, పొడుగ్గా ఉండాలని కోరుకుంటారు. అయితే, ఈ రోజుల్లో జుట్టు రాలడం ప్రధాన సమస్యగా మారింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఈ సమస్యతో ఆందోళన ఎక్కువగా చెందుతున్నారు. జుట్టు రాలి ఎక్కడ బట్టతల వస్తుందేమా అన్న ఆందోళన వారిలో కనిపిస్తుంది. ఇక, జుట్టు రాలడం ఆపడం కోసం చాలా మంది అనేక రకాల షాంపూలు, మార్కెట్లో దొరికే ప్రొడక్ట్స్ వాడుతున్నారు. వీటి వల్ల కూడా అనుకున్నంత ఫలితం ఏం కనిపించడం లేదు. ఇవి వాడుతున్నా జుట్టు రాలడం ఆగడం లేదు. అయితే, జుట్టు రాలడం వెనక అనేక కారణాలు ఉండొచ్చు. అంతేకాకుండా మన అలవాట్లు కూడా ఓ కారణమంటున్నారు బ్యూటీ ఎక్స్‌పర్ట్, కంటెంట్ క్రియేటర్ వంశిత. షాంపూతో తలస్నానం చేసే ముందు ఒక పని చేయడం చాలా మంది మర్చిపోతుంటారు. ఆ పని వల్లే జుట్టు రాలడం ఎక్కువగా ఉంటుందని ఆమె చెబుతున్నారు. ఉదయపూర్‌కి చెందిన వంశిత కంటెంట్ క్రియేటర్. ఆమె ఎక్కువగా బ్యూటీ, ఫ్యాషన్ విషయాలపై ఎక్కువగా కంటెంట్ క్రియేట్ చేస్తుంటారు. ఇందులో ఆమె ఎక్స్‌పర్ట్ అని బయోలో ఉంది. ఇక, తలస్నానం చేయడానికి, జుట్టు సంరక్షణకు సరైన మార్గాన్ని వివరిస్తూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు.వంశిత ప్రకారం జుట్టు రాలడానికి మనం చేసే కొన్ని తప్పులే కారణం. కొన్ని అలవాట్లు జుట్టును బలంగా మార్చడానికి, మెరిసేలా చేయడానికి, పొడుగ్గా ఉంచడానికి సాయపడతాయి. చాలా మంది తలస్నానానికి ముందు ఓ పొరపాటు చేస్తుంటారు. తలస్నానం చేసే ముందు జుట్టు దువ్వకోరు. అయితే, షాంపూతో తలస్నానానికి ముందు జుట్టును సరిగ్గా చిక్కులు లేకుండా చూసుకోవడం ముఖ్యం. లేదంటే జుట్టు బలహీనపడి విరిగిపోతుంది.

# కరకరలాడే కార్న్‌ఫ్లోర్ టిక్కీ ఇలా చేసుకుని తింటే..



ఈ కార్న్‌ఫ్లోర్ టిక్కీలు అందరికీ ఫేవరేట్ ఫుడ్. దీనిని మార్నింగ్ టిఫిన్ నుంచి మధ్యాహ్న భోజనం వరకు ఇష్టంగా తింటారు. ఈ రెసిపీని మీ ఇంట్లో ఉండే పదార్థాలతోనే రుచికరంగా చేసుకోవచ్చు. కార్న్‌ఫ్లోర్ టిక్కీ గురించి మీరు వినే ఉంటారు. ఇది తినడానికి మంచి స్నాక్స్. సాయంత్రం సమయంలో వీటిని చేసుకుని తింటే ఆ ఫీలింగే వేరు. దీనిని మీ ఇంట్లో ఉండే వాడే పదార్థాలతోనే ఈజీగా చేసుకోవచ్చు. కావాల్సిన పదార్థాలు: స్వీట్ కార్న్ ఒక కప్పు, 2 టేబుల్ స్పూన్స్ నూనె, 3 టేబుల్ స్పూన్లు కార్న్‌ఫ్లోర్, బంగాళాదుంప 1, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు, రుచికి సరిపడా ఉప్పు, అర టీస్పూన్ నల్ల మిరియాల పొడి, ఒక టీస్పూన్ కారం. తయారీ విధానం: ఒక గిన్నె తీసుకుని దానిలో ఒక ఉడికించిన బంగాళాదుంప వేసి, ఆ తర్వాత దానిలో స్వీట్ కార్న్ , కార్న్‌ఫ్లోర్, మిర్చి ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు, .సరిపడినంత ఉప్పు, కారం వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు, మీ చేతులకు వంట నూనెను కొద్దిగా రాసి టిక్కీలుగా చేసుకోండి. ఆ తర్వాత స్టవ్ వెలిగించి దాని మీద పాన్ పెట్టి 2 టేబుల్ స్పూన్స్ నూనె వేసి అది వేడయ్యాక టిక్కీలను ఒక దాని తర్వాత ఒకటి పాన్ మీద పెట్టి, వాటిని ఇరు వైపులా రంగు మారే వరకు బాగా వేయించండి. అంతే, వేడి వేడి కార్న్‌ఫ్లోర్ టిక్కీలు రెడీ. వీటిని గ్రీన్ చట్నీతో తింటే రుచికరంగా ఉంటాయి. బయట వాటితో కాకుండా ఇంట్లో ఉండే పదార్థాలతోనే చేసుకుంటాము కాబట్టి, ఇవి స్నాక్స్ కంటే రుచిగా ఉంటాయి. పిజ్జా, బర్గర్ తినే కన్నా ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు, ఈ రెసిపీ మన అనారోగ్య సమస్యలకు చెక్ పెడుతుంది.

## గులాబీ పువ్వులా.. ఆషికా అందాలు



అందాల చిన్నది ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, ఈ ముద్దుగుమ్మ తన గ్లామర్‌తో కట్టి పడేస్తోంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన అందాలతో అందరి మనసు దోచేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. కన్నడ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది ఈ చిన్నది. నందమూరి కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించి, ఈ మూవీతోనే తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ముఖ్యంగా ఎన్నో రాత్రులొస్తాయి గానీ అనే సాంగ్ రీమేక్‌లో ఈ ముద్దుగుమ్మ తన గ్లామర్, డ్యాన్స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇక ఈ మూవీ తర్వాత నాగార్జున సరసన నా సామి రంగ అనే మూవీలో నటించింది. కానీ ఈ మూవీ కూడా అంతగా హిట్ ఇవ్వలేకపోయింది. అయినా కూడా ఈ అమ్మడుకు అవకాశాలు వచ్చాయి. వరసగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఈ ముద్దుగుమ్మకు ఇప్పటి వరకు సరైన హిట్ లేదు అనే చెప్పాలి. ఇక ఈ చిన్నది రీసెంట్‌గా మాస్ మహారాజ్ రవితేజ సరసన భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే మూవీలో నటించించింది. ఈ మూవీలో ఈ బ్యూటీ, తన నటన, గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది , తాజాగా రెడ్ చీరలో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇక వీటిని చూసిన ఈ అమ్మడు ఫ్యాన్స్ అచ్చం గులాబీలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# టీ20 ప్రపంచ కప్‌నకు దూరం.. బంగ్లాదేశ్‌లో కొత్త టోర్నమెంట్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచ కప్ 2026 (T20 World Cup)కు దూరమైన బంగ్లాదేశ్ తమ దేశ ఆటగాళ్ల కోసం కొత్త టీ20 టోర్నమెంట్‌ను ప్రారంభించనుంది. దీనికి ఓడోమ్మో బంగ్లాదేశ్ ɿ20 కప్ 2026 (ODOMMO Bangladesh T20 Cup) అని పేరు పెట్టింది. 'ఓడోమ్మో' అంటే బంగ్లాలో అజేయమైన లేదా ఎవరికీ లొంగనిది అని అర్థం. ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈ టోర్నీ జరగనుంది. మూడు జట్లు పోటీపడతాయి. ధూమ్‌కేతు శ× జట్టుకు లిటన్ దాస్, దర్బార్ XI టీమ్‌కు నజ్ముల్ హుస్సేన్ శాంటో, దురంటో శ× జట్టుకు అక్బర్ అలీ నాయకత్వం వహించనున్నారు. ప్రైజ్‌మనీ, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులకు రూ.1.87 కోట్లు ఖర్చు చేస్తామని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధికారి తెలిపారు. మ్యాచ్‌లకు మరింత ఊపు తీసుకొచ్చేందుకు 'ఇంపాక్ట్ ప్లేయర్ రూల్'ను ఈ టోర్నీలో ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ నెల 9న ఫైనల్ నిర్వహిస్తారు. టీ20 ప్రపంచ కప్ 2026 ఈ నెల 7 నుంచి ప్రారంభంకానుంది. ఈ మెగా టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. భారత్‌లో మ్యాచ్‌లు ఆడటానికి బంగ్లాదేశ్ నిరాకరించింది. దీంతో ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌ను ప్రత్యామ్నాయ జట్టుగా ఆడించాలని ఐసీసీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కొత్త టోర్నమెంట్‌ను ప్రారంభించాలని నిర్ణయించింది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా అల్కరాస్..



**హైదరాబాద్ పెన్ పవర్:** పురుషుల టెన్నిస్‌లో కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసిన అతిపిన్నవయస్కుడిగా ప్రపంచ నంబర్ వన్ అల్కరాస్ (స్పెయిన్) చరిత్ర సృష్టించాడు. ఆదివారం హోరాహోరీగా సాగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో నొవాక్ జకోవిచ్ (సెర్బియా)పై 2-6, 6-2, 6-3, 7-5 తేడాతో అల్కరాస్ విజయం సాధించాడు. 22 ఏళ్ల అల్కరాస్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఇది తొలి టైటిల్. అతను ఇప్పటికే ఫ్రెంచ్ ఓపెన్ (2024, 2025), వింబుల్డన్ (2023, 2024), యూఎస్ ఓపెన్ (2022, 2025) టైటిళ్లు సాధించాడు. మరోవైపు.. జకోవిచ్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో ఇది తొలి ఓటమి. అంతకుముందు ఈ టోర్నమెంట్‌లో ఫైనల్ చేరిన పదిసార్లూ అతడు విజేతగా నిలవడం విశేషం. టెన్నిస్ చరిత్రలో అత్యధిక (25) గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్లు సాధించాలనుకున్న జకోవిచ్ ఆశలపై అల్కరాస్ నీళ్లుచల్లాడు. ప్రస్తుతం 24 టైటిళ్లతో ఉన్న నొవాక్.. 25వ టైటిల్ కోసం చాలా కష్టపడుతున్నాడు. చివరగా 2023లో యూఎస్ ఓపెన్ గెలిచాక.. అతడు మళ్లీ గ్రాండ్‌స్లామ్ కొట్టలేకపోతున్నాడు.

# అండర్19 వరల్డ్ కప్: పాక్‌తో ఇండియా ఢీ

## సెమీఫైనల్ బెర్తుపై టీమిండియా గురి

## మధ్యాహ్నం1 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో




**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్19 వరల్డ్ కప్‌లో అజేయంగా దూసుకెళ్తున్న యంగ్ ఇండియా.. హై ఓల్టేజ్ పోరుకు రెడీ అయింది. ఆదివారం జరిగే సూపర్6 ఆఖరి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇందులో గెలిచి సెమీఫైనల్‌కు చేరుకోవడంతో పాటు ఆసియా కప్ ఫైనల్లో పాక్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని కుర్రాళ్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వరల్డ్ కప్‌లో ఇండియా కుర్రాళ్ల ఆధిపత్యమే ఎక్కువగా కనిపించింది. గ్రూప్ దశలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, అమెరికాపై గెలిచారు. సూపర్6 తొలి మ్యాచ్‌లోనూ జింబాబ్వేను ఓడించి మంచి ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. దాంతో పాక్‌తో మ్యాచ్‌లోనూ టీమిండియానే ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. వైభవ్ సూర్యవంశీ (166 రన్స్), అభిగ్యాన్ కుండు (183), విహాన్ మల్హోత్రా (151) ఫామ్‌లో ఉండటం కలిసొచ్చే అంశం. వీళ్లకు తోడు కెప్టెన్ ఆయుష్ మాత్రే, ఆరోన్ జార్జ్ బ్యాట్ ఝుళిపిస్తే భారీ స్కోరు ఖాయం. బౌలింగ్‌లో పేసర్ హెనిల్ పటేల్, ఉదవ్ మోహన్, ఆర్.ఎస్ అంబరీష్‌పైనే ఎక్కువగా భారం ఉంది. వీళ్లందరూ సమష్టిగా చెలరేగితే ఇండియా విజయాన్ని అడ్డుకోవడం కష్టమే. మరోవైపు పాకిస్తాన్‌ను కూడా తక్కువగా అంచనా వేయలేం. సూపర్6 తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై గెలిచి మంచి జోరు మీదుంది. ఆసియా కప్ ఫైనల్లో 172 రన్స్ చేసిన ఓపెనర్ సమీర్ మిన్హాస్ మంచి ఫామ్‌లో ఉండటం పాక్‌కు కలిసొచ్చే అంశం.

# ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆ ముగ్గురు



సిట్రస్ & రోజెస్ రిట్రీట్: మిషా నారంగ్ ట్రాంక్విల్ మూమెంట్



అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, చిరంజీవి వంటి దిగ్గజాలు కేవలం వెండితెరపైనే కాదు.. నిజ జీవితంలో కూడా తమ సింప్లిసిటీతో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ వెనుక రహస్యం పరిశీలిస్తే.., రజనీకాంత్ హిమాలయాల యాత్రలు, మహావతార్ బాబాజీ బోధనలు వినేందుకు ఇష్టపడతారు. ఆయనకు షూటింగ్ లేకపోతే కేవలం సాధారణ పంచె, లుంగీలోనే కనిపిస్తారు. బిగ్ బి అమితాబ్ బచ్చన్ తన తండ్రి హరివంశ్ రాయ్ బచ్చన్ నుంచి సాహిత్యం, క్రమశిక్షణ అవవరుచుకున్నారు. ఈ వయసులో కూడా ఆయన సెట్స్‌లో అందరికంటే ముందు ఉండి అందరినీ గౌరవిస్తారు. అంతేకాదు యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా ఈ వయసులోను నటిస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి మొదటి నుంచి హనుమంతుడి భక్తుడు. సామాన్య కుటుంబం నుండి గ్లామర్ ప్రపంచంలోకి వచ్చి మెగాస్టార్‌గా ఎదిగేందుకు ఎంతో శ్రమించారు. ఒదిగి ఉండే స్వభావం ఆయన ప్రత్యేకత. పై ముగ్గురూ కొత్త వారితో కూడా ఎంతో ఆప్యాయంగా మాట్లాడే నైజం ఉన్నవారు. లగ్జరీ కంటే సాధారణ ఆధ్యాత్మిక జీవితం గడిపేందుకు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు.

**అహంకారం వీడితేనే అసలైన సుఖం**

నిజానికి ఏ మనిషి అయినా అహంకారం వీడితేనే సుఖం. ఎంత సింపుల్‌గా జీవిస్తే అంత మేలు! అనేది అక్షర సత్యం. ఈ స్టార్లందరూ తమలోని -అహాన్ని- పక్కన పెట్టారు కాబట్టే వేల కోట్ల ఆస్తి ఉన్నా సామాన్యుడిలా జీవించేందుకు వెనకాడరు. ఆధ్యాత్మికత అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు.. ఎదుటి మనిషిని గౌరవించడం తన మూలాలను మర్చిపోకపోవడం అని వీరు నిరూపిస్తున్నారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అరవింద్ స్వామి చెప్పిన ఈ సంఘటన ఎంతో ఆశ్చర్యం కలిగించింది. తళపతి (1991) షూటింగ్ సమయంలో సెట్లో ఒక బెడ్ పై అరవింద్ స్వామి ఆదమరిచి నిద్ర పోయారు. అయితే అది రజనీకి కేటాయించిన బెడ్ అనే విషయం అతడికి తెలియదట. అయితే ఆ సమయంలో అక్కడికి వచ్చిన రజనీకాంత్ ఆ దృశ్యం చూసారు. అయితే అతడిని నిద్రలేపి డిస్ట్రబ్ చేయలేదు. ఎవరో కొత్త కుర్రాడు.. పాపం అలసిపోయి నిదురపోతున్నాడు.. అని తను చాప తీసుకుని నేలపైనే నిదురించారట. అయితే కాసేపటికి నిదుర లేచి చూశాక అరవింద స్వామి షాక్ అయ్యారట. ఈ విషయాన్ని ఇప్పుడు అతడు గుర్తుచేసుకున్నారు.



మాళవిక మోహనన్ జ్యువెల్ గ్లో: గుడ్ హెయిర్ డే వైబ్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965